ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
20
జనగామ
మంగళవారం 1, ఆగస్టు 2017

టూరిజం సర్క్యూట్‌గా పాలకుర్తి



2

వల్మిడి గుట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

- పోతన సమాధిని అభివృద్ధి చేసేందుకు చర్యలు
- లక్ష్మీనర్సింహస్వామి ఆలయం ప్రాంగణంలో సోమనాథ కళాక్షేత్రం ఏర్పాటు
- త్వరలో పర్యాటక పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే ఎర్రబెల్లి

వలసలతో తండ్లాట!

తండాల నుంచి గిరిజనుల వలసబాట

సెంటర్ స్ప్రెడ్‌లో...

ఉపాధి కరువై.. కుటుంబ పోషణ బరువై.. తరిగొప్పుల మండలంలోని గిరిజనులు వలల బాట పట్టారు. 32 తండాల నుంచి ఇప్పటికే 2వేల మంది వివిధ నగరాలకు వలసవెళ్లినట్లు సమాచారం. దీంతో తండాల్లో ఏ ఇంటిని చూసినా తాళాలే కనిపిస్తున్నాయి. కొన్ని ఇళ్లలో పసిపిల్లలు, వృద్ధులు మాత్రమే కనిపిస్తున్నారు.. కాటికి కాళ్లు చాసిన తమకు చిన్న పిల్లలను అప్పగించి, కొడుకులు, కోడళ్లువలసపోయారంటూ వారు గోడు వెల్లబోసుకుంటున్నారు. వలసలు పెరగడంతో తండాల జీవనగతి ప్రభావితమవుతున్న తీరుపై ప్రత్యేక కథనమిది.

- తరిగొప్పుల

పండుటాకులపై బాధ్యతల భారం..




పై చిత్రంలో పిల్లలతో కనిపిస్తున్నది గుగులోతు బద్రి, నర్సింగ్ దంపతులు. వీరిది బొత్తలపర్రె శివారు పంచరాయితండా. వీరికి కొడుకు, కుమార్తె ఉండగా రెండు సంవత్సరాల క్రితం కొడుకు అనారోగ్యంతో మృతిచెందగా కూతురును అదే తండాలో మేనల్లుడికి ఇస్తే అల్లుడు కూడా యేడాడి క్రితం మృతిచెందాడు. దీంతో కూతురు, కోడలు ఇద్దరు బతుకుదెరువు కోసం వలసవెళ్లారు. వారి పిల్లలను ఈ వృద్ధ దంపతులే చూసుకుంటున్నారు.



పాక్కిళ్లు లేచిన వాకిళ్లు

- ఉపాధి కరువై.. కుటుంబ పోషణ బరువై..
- కూలిపనులను వెతుక్కుంటూ నగరాలకు పయనం
- నగదు అడ్వాన్సులను ఎరగా వేసి, వలసలను ప్రోత్సహిస్తున్న మేస్త్రీలు



ఆటోలే ఆధారం

నేడు ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం

- దినసరి ఆదాయం.. నిత్యపోరాటం
- జీవనోపాధి పొందుతున్న నిరుద్యోగులు

వివరాలు : 9లో..



ఉమ్మడి జిల్లాలో నెం.1



స్టేషన్‌ఘన్‌పూర్ పాల సేకరణ కేంద్రం

- పదిహేను ఏళ్ల క్రితం డెయిరీ ప్రారంభం
- ప్రతీ రోజూ 8 వేల లీటర్ల పాల సేకరణ
- అధిక ధర చెల్లింపుతో పాడి రైతులకు అండ
- విజయ డెయిరీతో అనేక ప్రయోజనాలు

వివరాలు : 20లో..

వోడీఎఫ్ జిల్లా కోసం కృషి చేయాలి

- అందరూ సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్ శ్రీదేవసేన
- సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలి: ఎమ్మెల్యే ఎర్రబెల్లి

వివరాలు : 3లో..

టూరిజం సర్క్యూట్‌గా పాలకుర్తి

- త్వరలో పర్యాటక పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు



బమ్మెరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దయాకర్‌రావు

పాలకుర్తి : బసవపురాణం గ్రంధకర్త పాల్కూరికి సోమనాథుడు, భాగవత గ్రంధ కర్త బమ్మెర పోతన, రామాయణ సృష్టి కర్త వాల్మీకి మహర్షి నడియాడిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు సీఎం కేసీఆర్ అన్ని చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని పాలకుర్తి, వల్మిడి, బమ్మెర గ్రామాలను ఆర్కిటెక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే దయాకర్‌రావు సందర్శించి పరిశీలించారు. వల్మిడి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం గుట్టపై ఉన్న గుండం, కల్యాణ మండపాన్ని పరిశీలించారు. వల్మిడి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి రూ. 10 కోట్లు, వల్మిడికి రూ. 5 కోట్లు, బమ్మెరకు రూ. 7.50 కోట్లు మంజూరయినట్లు చెప్పారు. అంతేకాకుండా రూ. కోటి నిధులతో త్వరలో సీసీ రోడ్లు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. వల్మిడి నుంచి పాకాల వరకు బీటి రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. వల్మిడి చెరువులే కాకుండా నియోజకవర్గంలోని చెరువుల్లో ఏడాది పాటు నీరు పుష్కలంగా ఉండేల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. వల్మిడి గట్టపైన కాటేజీలు, రామాలయం, కల్యాణ మండపంతో పాటు శాశ్వత నిర్మాణం కోసం తాగు నీరు, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. బమ్మెర గ్రామంలోని పోతన సమాధిని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ఆర్‌అండ్‌డీ రోడ్డు నుంచి పోతన మందిరం వరకు బైపాస్ రోడ్డు, పాలకుర్తిలో శ్రీసోమేశ్వ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం ప్రాంగాణంలో పాల్కూరికి సోమనాథ కళాక్షేత్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతం ఐదేళ్లలో కనీవిని ఎరుగని రీతిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఆర్‌డీవో మాలతీ, ఆర్కిటెక్ అధికారులు శ్రీనివాస్, ఎంపీపీ భూక్య ధల్జీత్‌కౌర్, సర్పంచ్‌లు రాపర్తి కొంరయ్య, అంజమ్మ, ఎల్లమ్మ, ఎంపీటీసీలు కత్తి సైదులు, విజయ, కృపాకర్, తహసీల్దార్, బన్సీలాల్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఈవో సదానందం, మాశెట్టి ఉపేందర్ ఉన్నారు.



ర్యాలీగా తరలిన విద్యార్థులు

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

- అమ్మకాలపై నిర్భయంగా సమాచారం అందించాలి
- వెస్ట్‌జోన్ డీసీపీ తేజావత్ వెంకన్న

జనగామ టౌన్: సామాజిక బాధ్యతగా డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ తేజావత్ వెంకన్న పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక నిర్మూలన ర్యాలీలో వందలాది విద్యార్థులు, యువజన సంఘాలు, పోలీస్ సిబ్బంది పాల్గొనగా డీసీపీ వెంకన్న ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంపై ప్రజలు, విద్యార్థుల్లో విస్తృత అవగాహన పెరగాలని, విద్యార్థులు డ్రగ్ నిర్మూలన చైతన్యంతో పనిచేయాలన్నారు. డ్రగ్స్ అమ్మకాలు, రవాణా లాంటి సాంఘీల కార్యకలపాలు ఎక్కడా జరిగిన వెంటనే నిర్భయంగా అందించాలన్నారు. ఏసీపీ పద్మనాభరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. చౌరస్తా నుంచి నెహ్రూపార్క్ వరకు డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించి మానవహారంతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. సీఐ ముసిసె శ్రీనివాస్, ఎస్సైలు సంతోషం రవీందర్, పరమేశ్వర్, టీఆర్ఎస్వీ జిల్లా ఆర్డినేటర్ ప్రణీత్‌రెడ్డి, రావుల తిరుమల్‌రెడ్డి, టీజీవీపీ నాయకులు పిట్టల సురేష్, తీగల సిద్దూగౌడ్, యువజన సంఘాల నాయకులు మిద్దెపాకల లెనిన్, దస్తగీర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తున్న డీసీపీ వెంకన్న

రేషన్ డీలర్ల సమ్మె వాయిదా

జనగామ, ఆంధ్రజ్యోతి: డిమాండ్ల సాధన కోసం మూడు నెలలుగా ఆందోళన చేస్తున్న రేషన్ డీలర్లు ఆగస్టు 1వ తేదీ నుంచి తలపెట్టిన సమ్మెను వాయిదా వేసుకున్నారు. డీలర్లను ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.30వేల గౌరవ వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఆందోళన చేస్తూన్న విషయం విదితమే. డీలర్ల సమస్యలపై పౌరసరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌తో ఇటీవల జరిగిన చర్చలు విఫలం కావడంతో ఆగస్టు 1 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆగస్టు రేషన్ కోటాకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా డీడీలు చెల్లించలేదు. ఈ క్రమంలో సోమవారం సంఘం నాయకులతో మరోసారి హైదరాబాద్‌లో చర్చలు జరిగాయి. సమస్యలను 40 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో పాటు సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్తామని ఇచ్చిన హామీతో సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు రేషన్‌డీలర్ల సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బత్తుల రమేష్, జనగామ డివిజన్ అధ్యక్షుడు దుగ్గింపుడి కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. 40 రోజుల్లో సమస్య పరిష్కరించకుంటే నిరవధికంగా రేషన్‌షాప్‌లు మూసివేస్తామని వారు తెలిపారు.

నేడు ఆటోల బంద్

జనగామ కల్చరల్: ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్లు నాయకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు జనగామ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ అంబేద్కర్ చౌరస్తా వరకు ఆటోల భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జనగామ జిల్లా ఆటో సంఘాల నాయకులు జేరిపోతుల కుమార్, బాల్దె శ్రీశైలం చెప్పారు.



బాబుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్

కుర్చపల్లి ఉపసర్పంచ్‌గా బాబు

జనగామ, ఆంధ్రజ్యోతి (రఘునాథపల్లి రూరల్) : మండంలోని కుర్చపల్లిలో సోమవారం గ్రామ ఉప సర్పంచ్‌ని ఎన్నుకున్నారు. 10 వార్డు సభ్యుడిగా ఇటీవల ఎన్నికైన తోకల బాబును ఎన్నికల రిటర్నింగ్ అధికారి డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్ సమక్షంలో ఇతర వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే గతంలో ఇదే వార్డు సభ్యుడిగా ఉన్న పార్నంది బాబు అనారోగ్యాంతో మృతి చెందగా ఆయన స్థానం ఖాళీ ఏర్పడింది. దీనికి పక్షం రోజుల క్రితం ఉప ఎన్నిక నిర్వహించగా బాబు గెలుపొందారు. సర్పంచ్ మినుకూరి దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బి. యాదలక్ష్మి, చెరుకు రజిని, చాతరబోయిన స్వరూపు, చాగంటి కనకరాజు, పార్నంది వెంకటస్వామి పాల్గొన్నారు.

శాశ్వత ప్రాజెక్టులకు లయన్స్ క్లబ్‌లు ప్రాధాన్యమివ్వాలి

లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ



వైస్ జిల్లా గవర్నర్ జాన్‌బన్నీని సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు

జనగామ, ఆంధ్రజ్యోతి : సామాజిక సేవలో ముందుండే లయన్స్ క్లబ్‌లు శాశ్వత ప్రాజెక్టులకు ప్రాధాన్యమివ్వాలని లయన్స్ జిల్లా వైస్ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ కోరారు. ఆదివారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ 43వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం స్థానిక లయన్స్ భవన్‌లో అట్టహాసంగా జరిగింది. క్లబ్ అధ్యక్షుడు మార్క వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జాన్‌బన్నీ ముఖ్య అతిథిగా హాజరుకాగా గౌరవ అతిథులుగా మరో వైస్ గవర్నర్ పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, మాజీ గవర్నర్లు కాసం అంజయ్య, జిల్లా క్యాబినేట్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.రంగారెడ్డి, రీజియన్ చైర్మన్ సీహెచ్. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారిగా ఎన్నికయిన గంగిశెట్టి ప్రమోద్‌కుమార్, టి.వెంకట నారాయణ, కృష్ణజీవన్ బజాజ్ కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నలుగురు కొత్త సభ్యులను క్లబ్‌కు పరిచయం చేశారు. జాన్ బన్నీ మాట్లాడుతూ 43 ఏళ్లుగా క్లబ్ అందిస్తున్న సేవలను కొనియాడారు. సేవా కార్యక్రమాలలో నూతన కార్యవర్గం మొదటి స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వివిధ క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులు పంటల బీమా చేసుకోవాలి : డీఏవో వీరునాయక్

పాలకుర్తి : ప్రకృతి వైపరిత్యాల వల్ల పంటలు నష్టపోకుండా రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేసుకోవాలని డీఏవో వీరునాయక్ అన్నారు. సోమవారం మండలంలోని కోతులబాద్ గ్రామంలో ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనా, వాతవరణ ఆధారిత పం ట బీమాపై ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సభకు సర్పంచ్ స్వరూప అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా వీరునాయర్ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫసల్ బీమా యోజనా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. రైతులు తప్పనిసరిగా పంటలను బీమా చేసుకుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో రమాదేవి, ఏఈవోలు సరిత, శ్రావణి ఉన్నారు.



మాట్లాడుతున్న వీరునాయక్

నరేందర్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు



అవార్డు అందుకుంటున్న నరేందర్

జనగామ కల్చరల్: జనగామ జిల్లా కేంద్రానికి చెందిన డ్రాయింగ్ టీచర్ లోలకపూరి నరేందర్ ఎక్స్‌లెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ నెల 30న సికింద్రాబాద్ లోని సూర్యచంద్ర సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 2017 సంవత్సరానికి గాను సి.నారాయణరెడ్డి ఎక్స్‌లెన్స్ అవార్డును నరేందర్ అందుకున్నారు. డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో సమాచార కమిషనర్ పి.విజయబాబు చేతుల మీదుగా నరేందర్ ఈ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో సినీ నటుడు కౌశిక్ బాబు, సూర్య చంద్ర సంస్థ ఆర్గనైజర్ పల్లె మోహన్‌చంద్ర పాల్గొన్నారు.

ఓడీఎఫ్ జిల్లా కోసం కృషి చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీ దేవసేన, ఎమ్మెల్యే దయాకర్‌రావు

- అందరూ సమన్వయంతో పని చేయాలి: కలెక్టర్ శ్రీదేవసేన
- సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలి: ఎమ్మెల్యే ఎర్రబెల్లి

పాలకుర్తి : ఏడాదిలోపు జనగామను బహిరంగ మల మూత్రవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ శ్రీ దేవసేన సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమీక్షా సమావేశానికి కలెక్టర్ శ్రీదేవసేన, ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈజీఎస్ పథకంలో చేపట్టే శ్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పాఠశాలల్లో వంట గదులు, మరుగుదొడ్ల పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సిద్దిపేట తరహాలోనే జనగామ జిల్లాను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు.

ఎమ్మెల్యే దయాకర్‌రావు మాట్లాడుతూ శ్మశాన వాటికకు గ్రామాల్లో భూమి దొరకకపోతే దాతల సహకారంతో కొనుగోలు చేసి పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాల్సిన అవసరముందన్నారు. మిషన్ భగీరథ పథకంలో చేపడుతున్న పైపులైన్ నిర్మాణ పనులు నత్త నడకన నడుస్తున్నాయని, వెంటనే పనుల పురోగతి పెంచాలని అదేశించారు. ప్రతీ ఇంటి వరకు పైపులైన్ వేసి నల్లా కనెక్షన్లు ఇవ్వాలని, సెప్టెంబర్ 30 లోపు మిషన్ భగీరథ పనులు పూర్తి చేసి ప్రజలకు తాగునీరు అందిచాలని, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.

ఈ సమావేశంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీనాయక్, డీపీవో రవి కుమార్, ఎంపీపీలు ధర్జీత్‌కౌర్, సోమనర్సమ్మ, కొడకండ్ల జడ్పీటీసీ బాకి లలిత, తహసీల్దార్ వీరస్వామి, బన్సీలాల్, ఎంపీడీవోలు ప్రవీన్‌కుమార్, ఈఈ కృష్ణయ్య, డీఈ రమేష్, సర్పంచులు అంజమ్మ, నాగిరెడ్డి, పుల్లయ్య, కత్తి సైదులు, విజయ తదితరులున్నారు.

రుణమాఫీ వల్లే బ్యాంకులు బలోపేతం

- ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు

జనగామ, ఆంధ్రజ్యోతి (దేవరుప్పుల): ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేయడం వల్లే డీసీసీ బ్యాంకులు బలోపేతమయ్యాయని ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని మాధాపురంలో అనారోగ్యంతో మృతిచెందిన జూకంటి పరుషరాములు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయాన్ని అందించారు. సింగరాజుపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఎరువుల నిల్వలు చేసుకునేందుకు గోదాంను ప్రారంభించారు. అనంతరం పీఏసీఎస్ పరిధిలోని రైతులకు పంటరుణాలకు సంబంధించి రూ. 8లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవరుప్పుల ప్రాంతంలోని వాగులపై నాలుగు చెక్‌డ్యాంలు నిర్మించడంతో పాటు అన్ని గ్రామాల చెరువులను గోదావరి జలాల ద్వారా నింపేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్టు వివరించారు. వేసవిలో కూడా చెరువుల మత్తడి పోసేవిధంగా కృషి చేస్తామన్నారు. రెవెన్యూ శాఖలో అవినీతి ఎక్కువగా ఉందని, పహణీ తీయాలన్నా, సవరణ చేయాలన్నా, పట్టా చేయాలన్నా ఎంతో కొంతఇస్తే కాని పనులు కావటం లేదన్నారు. రెండు మూడు నెలల్లో అవినీతి పూర్తిగా రూపుమాపుతామని అన్నారు.

కార్యక్రమంలో డీసీవో పుల్లారావు, సీఈవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్‌రెడ్డి, ఎంపీపీ సోమనర్సమ్మ, కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తీగల దయాకర్, సర్పంచులు అంగడి యాదగిరి, బస్వ మల్లేశం, మేడ సునీత, డైరెక్టర్లు తిరుమలేష్, ఎలకొండ అంజయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి రమేష్, నాయకులు మేకపోతుల ఆంజనేయులు, మల్లారెడ్డి, జలేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, పాముమోహన్, అన్నారపు యాదగిరి, స్వరూప, సోమనర్సయ్య, భిక్షపతి, పరమేశ్వర్, సోమయ్య, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



రైతులకు పంటరుణాల చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి

గ్రీవెన్స్‌కు 81 దరఖాస్తులు



ప్రజల వద్ద దరఖాస్తులు స్వీకరిస్తున్న జేసీ వనజాదేవి

జనగామ టౌన్: జిల్లాకేంద్రంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి. జేసీ వనజాదేవి వాటిని స్వీకరించారు. నర్మెట మండలం మచ్చుపహాడ్ శివారు లోక్యతండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ గిరిజనులు భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివచ్చి జేసీకి వినతిపత్రం అందించారు. వారిలో జీవీఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌నాయక్, రమేష్, శ్రీనునాయక్, రవి, నవీన్, సురేష్ పాల్గొన్నారు. గిరిజనతండాలలో గుడుంబా తయారీ మానివేసిన గిరిజనులకు పునరావాసం కల్పించాలని మీట్యా నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సంఘం నాయకులు, బెల్లి కులస్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించాలని కేవీపీఎస్ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. చిల్పూర్ మండలం పల్లగుట్టకు చెందిన జి.సాంబరాజు ట్రైసైకిల్ కోసం దరకాస్తు చేసుకోగా జేసీ స్పందించి వెంటనే మంజూరి కోసం ఆదేశాలు జారీ చేశారు. ఇంకా పింఛన్లు, ఉపాధి రుణాలు, భూపంపిణీ, ఇతర సమస్యలపై మొత్తం 81 మంది దరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో డీఏవో వీరునాయక్, హార్టికల్చర్ అధికారి లత, డీఈవో యాదయ్య, డీఎస్‌వో రుక్మిణీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టాలి: జేసీ

ప్రజావాణిలో వచ్చిన ప్రతీ దరఖాస్తును పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ మాదాటి వనజాదేవి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఏవో విశ్వప్రసాద్‌తో కలిసి ఆమె గ్రీవెన్స్‌లో దరఖాస్తులు స్వీకరించిన అనంతరం అధికారులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులకు సలహాలు, సూచనలు అందించారు.

మానవాళి మనుగడకు చెట్లే ఆధారం..

జనగామ కల్చరల్: మానవాళి మనుగడకు చెట్లే ఆధారమని జేసీ వనజాదేవి అన్నారు. సోమవారం యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో మినీ స్టేడియంలో మొక్కలు నాటారు. నాటిన చెట్లను కాపాడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. యువజన సర్వీసులు మరియు క్రీడల అధికారి జీ.వి.గోపాలరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

దుర్గామాత ఆలయంలో చోరి

తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ గ్రామంలోగల దుర్గామాత ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గ్రామ శివారులో గల ఈ ఆలయ ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి అమ్మవారి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న వీఆర్‌వో జయాలు, తహసీల్దార్ ఆదేశాలమేరకు ఘటన స్థలానిన పరిశీలించి అమ్మవారి వెండి కన్నుతో పాటు హుండీలో గల నగదు పోయినట్లు ధ్రువీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జరగిన ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని వీఆర్‌వోతో పాటు సర్పంచ్ భిక్షపతి, కారోబార్ కృష్ణమూర్తి తెలిపారు.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

జనగామ టౌన్: కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వివాహిత మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. జనగామ మండలం పెంబర్తి గ్రామానికి చెందిన మంద పుష్పలీల(48) తన తల్లిగారింట్లో ఎవరూలేని సమయంలో కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకోగా 90 శాతం కాలిన గాయాలతో మృతి చెందింది. పుష్పలీలకు 25 ఏళ్ల క్రితం వివాహం కాగా ఓ కూతురు, కుమారుడి వివాహాలు చేసి, భర్త యాద గిరిరెడ్డితో కలిసి హైదరాబాద్ శివారు చందుపట్లలో ఉంటోంది. గ్రామంలో తల్లిదండ్రులు చనిపోగా అన్నదమ్ముల నుంచి తనకు డబ్బులు రావాలని అప్పుడప్పుడు ఇక్కడికి వస్తూవుండేది. ఈ క్రమంలో బంధువులు, అన్నదమ్ములు బాకీ డబ్బులు ఇవ్వడంలేదని సోమవారం నాడు గ్రామస్థులతో చెప్పి ఇంట్లో తలుపులు బిగించుకొని నిప్పంటించుకొంది. ఎస్సై రవీందర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు ప్రారంభించారు.

బీఎల్‌వోలకు శిక్షణ

లింగాలఘణపురం: మండలంలోని బూత్‌లెవల్ అధికారులకు సోమవారం లింగాలఘణపురం తహసీల్దార్ డాక్టర్ కన్నం నారాయణ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల నమోదు ప్రక్రియ, సవరణ, మార్పులపై అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

'ఆగాపేటను గ్రామ పంచాయతీ చేయాలి'

జనగామ, ఆంధ్రజ్యోతి : మండల కేంద్రం శివారు ఆగాపేట గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం ఆగాపేట గ్రామస్తులు గ్రీవెన్స్ సెల్‌లో జేసీ వనజాదేవికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఆగాపేటకు జనాభా పరంగా, ఓటింగ్ పరంగా గ్రామ పంచాయతీ అయ్యే అన్ని అర్హతలున్నాయన్నారు. 2 వేలకు పైగా జనాభా ఉందన్నారు. ఆగాపేటను దాని చుట్టూ ఉన్న తండాలను కలుపుకొని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ అయితేనే ఆగాపేట త్వరితగతిన అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో సిరిగిరి నర్సయ్య, బుడ్డ భాస్కర్, ముప్పిడి విజయ ప్రతాప్, యారవ సాల్మన్‌రెడ్డి, వెంకటేష్, చంద్రమౌళి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వంద శాతం పన్నులు వసూలు చేశాం



సిద్ధిని మహిపాల్, సర్పంచ్, తరిగొప్పుల

ప్ర: గ్రామ పంచాయతీలో పన్నుల వసూలు ఎంత వరకు పూర్తి చేశారు?

జ: నేను సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామంలో 100 శాతం పన్నులు వసూలు చేశాము.

ప్ర: గ్రామాల్లో మరుగు దొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తి చేశారా?

జ: ఇప్పటి వరకు 98 శాతం మాత్రమే ఈజీఎస్ స్కీంలో మరుగు దొడ్లు నిర్మించాము. ఇంకా ఎస్‌బీఎం పథకం కింద మరుగుదొడ్లు మంజూరయితే 100 శాతం పూర్తవుతుంది.

ప్ర: ఇంకుడు గుంతల నిర్మాణం ఎంత వరకు పూర్తి చేశారు?

జ: ఈజీఎస్‌లో గ్రామంలో ప్రతీ ఇంటికి ఇంకుడు గుంత మంజూరయ్యింది త్వరలో నిర్మిస్తాం.

- తరిగొప్పుల

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



బచ్చన్నపేట పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు



స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఉన్న కాంగ్రెస్ నాయకులు

చిలుపూర్ : చలో సిరిసిల్ల కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను గుర్తించి ముందస్తు అదుపులోకి తీసుకున్నామని చిలుపూర్ ఎస్సై ఎం. కరుణాకర్ తెలిపారు. సోమవారం ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న సిరిసిల్ల సభకు అనుమతి లేనందున మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఎస్సీ సెల్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ గడ్డమీది వెంకటస్వామి, బీసీ సెల్ నాయకులు కండ్లకోలు బాలరాజు, చిన్నపెండ్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు యాదవరెడ్డి తదితరులున్నారు.

నర్మెటలో..

జనగామ, ఆంధ్రజ్యోతి : సిరిసిల్లా జిల్లా నేరెళ్ల గ్రామ ఘటనపై కాంగ్రెస్ తలపెట్టిన సిరిసిల్లా ముట్టడికి మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లకుండా సోమవారం మండల కాంగ్రెస్ నాయకులను నర్మెట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో పీ. కనకయ్య, బీ. అశోక్, బీ.సుధాకర్, జ్ఞాని ఉన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: సిరిసిల్లలో దళితులపై జరిగిన దాడిని నిరసిస్తూ చలో సిరిసిల్లకు కాంగ్రెస్ శ్రేణులు వెళ్లేందుకు సిద్ధమైన నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుర్రపు బాల్‌రాజు, నాయకులు అజీం, జిల్లా రాజేశ్వర్, దాచేపల్లి నర్సింగరావు, దేవరకొండ రమేశ్, జంపయ్య, సుధాకర్, వెంకటేశ్వర్లలను ఎస్సై భరత్ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: ముందస్తు చర్యలో భాగంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులను స్థానిక ఎస్సై రాజేష్ నాయక్ అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు అర్జుల మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ సంపత్, దామెర జేరాజు ఉన్నారు.

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్‌లో..

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్: నేరెళ్ల ఘటన నేపథ్యంలో సోమవారం లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పాల్గొంటున్న బహిరంగ సభకు వెళ్లకుండా స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గోనెల ఎల్లయ్య, జి.రాజయ్య, చింత ఎల్లయ్య, వెంకటనర్సు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బస్ పాస్ మేళా

గుండాల : గుండాల మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయ ఆవరణలో మండల సమైక్య ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలకు చెందిన 38 మంది దివ్యాంగులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీపీ వేణుగోపాల్ యాదవ్, జడ్పీటీసీ రామక్రిష్టారెడ్డి, ఏపీయం సదానందం, డిపో ఇన్‌చార్జ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

'భూ సమస్యలు పరిష్కరిస్తాం'

బచ్చన్నపేట: రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగి ఇబ్బందులు పడకూడదనే రెవెన్యూ యంత్రాంగం గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తోందని తహసీల్దార్ విజయభాస్కర్ అన్నారు. సోమవారం మండలంలోని కేశిరెడ్డిపల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులంతా చేరుకుని సదస్సు నిర్వహించారు. కంప్యూటర్, ప్రింటర్‌లను సైతం వెంట తీసుకొచ్చి పహణీలు, 1బీ, కార్యాలయ నోట్‌లు, ఇతర సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. రెవెన్యూ అధికారులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు పరిష్కరిస్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామానికి రెండు, మూడు రోజులు అయినప్పటికీ సమస్యల పరిష్కారంపైనే దృష్టి సారిస్తామని తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల వీఆర్‌వోలు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

చిలుపూర్ : ప్రభుత్వం చేపట్టనున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో మూడెకరాల స్థలాన్ని సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్ కుమార్‌లు పరిశీలించారు. సోమవారం గ్రామ సమీపంలోని బీసీ కాలనీని ఆనుకొని సర్వే నంబర్ 291, 293లలో ఉన్న ప్రైవేటు భూమిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించడంలో భాగంగానే స్థల పరిశీలన చేపట్టామన్నారు. మొదటి విడతలో 60 ఇళ్లను నిర్మించుకునేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య రమేష్ నాయక్, చిలుపూర్ దేవాలయ డైరెక్టర్ గజ్జెల దామోదర్, టీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి జనగాం యాదగిరి పాల్గొన్నారు.

ఐకేపీ వార్షికోత్సవ సమావేశం

జనగామ, ఆంధ్రజ్యోతి : ఇందిరా క్రాంతి పథకం 8వ, వార్షిక సమావేశంలో సోమవారం మండలంలోని గానుగుపహడ్‌లో సంఘం అధ్యక్షులు బాలమ్మ, సువర్ణల అధ్యక్షతన జరిగింది. గ్రామంలో ఉన్న రాజరాజేశ్వరీ, మణికంఠ మహిళా గ్రూపులకు సంబంధించిన సంఘం కార్యక్రమాలు, సంవత్సరంలో వారు చేసిన పనితీరును సమావేశంలో చర్చించుకున్నారు. సమావేశంలో సర్పంచ్ గుర్రం కుమార్, సిసి రఘు, వీవోఏలు భవాని, ఆంజనేయులు, మహిళలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న హరితహారం



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో, ఏపీవో

జనగామ, ఆంధ్రజ్యోతి : హరితహారం మూడవ విడుతలో భాగంగా నాటిన ప్రతీ మొక్కను కాపాడాలని ఎంపీ డీవో మహ్మద్ హాషీం అన్నారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు హరితహారం కింద మామిడి, చింత, వేప తదితర మొక్కలు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందచేశారు. కార్యక్రమంలో ఏపీ వో భిక్షపతి, ఈవోపీఆర్డీ కతలప్ప, జీపీ కార్యదర్శు లు ఇష్తకారుద్దీన్, ప్రవళిక, వీఆర్వో సురేష్ పాల్గొన్నారు.

పసరమడ్లలో..

జనగామ, ఆంధ్రజ్యోతి : మండలంలోని పసరమడ్లలో మూడవ విడత హరితహారం సోమవారం అర్బన్ సీఐ ముశికె శ్రీనివాస్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలను కాపాడే విధంగా స్థానికులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల సంజీవ, ఎంపీటీసీ జీ. మహేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల: గ్రామాలలో ప్రతీ ఇంటికి మొక్కలు నాటాలని ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్, జడ్పీటీసీ మందడి రామక్రిష్టారెడ్డి అన్నారు. మండలంలోని గంగాపురం గ్రామంలో సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ స్వప్న, ఎంపీడీవో నర్సయ్య, సర్పంచ్ గార్లపాటి శ్రీలత, ఎంపీటీసీ సింగారం సునిత, గార్లపాటి సోమిరెడ్డి, వీఆర్‌వోలు చారి, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నర్మెటలో..

జనగామ, ఆంధ్రజ్యోతి : హరితహారంలో భాగంగా నాటిన ప్రతీ మొక్కను కాపాడాలని నర్మెట ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. సోమవారం మండలంలోని గండిరామవరం గ్రామంలో సర్పంచ్ బావండ్లపల్లి భూమాతరాజుతో కలిసి మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొడికె ఎల్లయ్య, మహిళలు పాల్గొన్నారు.

లింగాల ఘణపురంలో..

లింగాల ఘణపురం: ఊరంతా పచ్చదనంతో వికసించాలని లింగాలఘణపురం ఎస్సై వేణుగోపాల్ అన్నారు. సోమవారం మండలంలోని నవాబుపేట జడ్పీ హైస్కూల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో 100 మొక్కలు నాటి 2200 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పోషమ్మ, హెచ్‌ఎం ఆనంద్‌కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'విజయవంతంగా ఆపరేషన్ ముస్కాన్'



మాట్లాడుతున్న ఎస్సై

చిలుపూర్ : నెల రోజులపాటు స్టేషన్ ఘన్‌పూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని చిలుపూర్ ఎస్సై ఎం. కరుణాకర్ అన్నారు. సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఆపరేషన్ ముస్కాన్ డివిజన్ ఇన్‌చార్జ్‌గా అదనపు భాధ్యతలు చేపట్టి డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించి, బాలసదన్‌కు తరలించామని, నిబంధనలకు విరుద్ధంగా పనిలో చేర్చుకున్న యాజమానులపై కేసులు నమోదు చేయడంతో పాటు భవిష్యత్‌లో బాలకార్మికులను పనిలో చేర్చుకుంటే జరిగే పరిణామాలపై అవగాహన కలిగించడం జరిగిందన్నారు. నెలరోజుల వ్యవధిలో మొత్తం 18మంది బాల కార్మికులను గుర్తించామని తెలిపారు.

బోర్‌వెల్ పనులు ప్రారంభం

చిలుపూర్ : గ్రామ ప్రజల సౌకర్యార్థం పోశమ్మ దేవాలయ సమీపంలో బోర్‌వెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని గార్లకుంట సమీపంలో ఉన్న పోశమ్మ దేవాలయం ఎదుట బోర్‌వెల్ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు తాళ్లపల్లి సంపత్‌కుమార్, టీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి జనగాం యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, ఉపానందచారి, లింగమూర్తి, రవి పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

జనగామ, ఆంధ్రజ్యోతి : మండలలోని దాసన్నగూడెం గ్రామానికి టీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అరూరి కుమార్ తల్లి పోచమ్మ(50)అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. కాగా, స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారిని ఓదార్చారు. ఆయన వెంట మండల ఇన్‌చార్జి మారుజోడు రాంబాబు, పార్టీ మండల అధ్యక్షుడు పోకల శివకుమార్, నాయకులు చెంచు రమేష్, దావరి యాకయ్య, లోనే శ్రవన్‌కుమార్, సర్పంచ్‌లు బైరోగోని బాబు, పెండ్లి మల్లారెడ్డి, తోటకూర వెంకటయ్య ఉన్నారు.

కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా మహేష్



జనగామ, ఆంధ్రజ్యోతి : కిసాన్‌మోర్చా దేవరుప్పుల మండల అధ్యక్షుడిగా ఇటుకాల మహేష్ నియమితులైనట్లు బీజేపీ మండల అధ్యక్షుడు చింత సృజన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పార్టీ ఈ పదవిని అప్పగించినందుకు పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానన్నారు. పార్టీ ముఖ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

‘ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది’

లింగాల ఘణపురం: విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎంఈవో చంద్రారెడ్డి అన్నారు. సోమవారం లింగాల ఘణపురం మండలం కళ్లెం యూపీఎస్ పాఠశాలకు చెందిన ప్రభాకర్ అనే ఉపాధ్యాయుడు పదవీ విరమణ చేయగా గ్రామస్తులు, విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాటాడుతూ వృత్తులన్నింటిలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ లావణ్య రమేశ్, గ్రామస్థులు నకీర్త శ్రీనివాస్, మబ్బు మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్‌కు గుణపాఠం తప్పదు

కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగేష్



సమావేశంలో మాట్లాడుతున్న కడారి నాగేష్

జనగామ ఆంధ్రజ్యోతి (రఘునాథపల్లి): దళితులను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దళితుల చేతిలో గుణపాఠం తప్పదని కాంగ్రెస్ ఎస్సీ సె ల్ జనగామ జిల్లా అధ్యక్షుడు కడారి నాగేష్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కడారి నాగేష్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్భాటంగా ప్రకటిస్తున్న సీఎం కేసీఆర్ ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న మాఫియాకు కేసీఆర్‌కు అండగా ఉంటూ ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతున్నారని, ఇప్పటికైనా దళితులపై అక్రమంగా నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేసి అక్రమంగా ఇసుక దందాకు పాల్పడుతున్న వారిని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ మాసాన్‌పల్లి లింగాజీ, మినుముల యాదవరెడ్డి, కడారి చిన నగేష్, పర్వత యాదగిరి, యాదగిరి పాల్గొన్నారు.

‘మహబూబ్‌నగర్ జేసీపై చర్య తీసుకోవాలి’

జఫర్‌గడ్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం వీఆర్వో ఎమ్డీ. మహ్మద్ పాషాపై దాడి చేసిన జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నయుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డిమాండ్ చేస్తూ సోమవారం మండల వీఆర్‌వోల సంఘం ఆధ్వర్యంలో తహసీల్‌దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. గ్రామ సభలో పాల్గొన్న వీఆర్‌వో భూముల వివరాలు సక్రమంగా చెప్పడం లేదని మహమూద్‌పాషాను గ్రామ సభలోనే కొట్టిన జాయింట్ కలెక్టర్ శివకుమార్‌నాయుడు వీఆర్‌వోకు వెంటనే బే షరతుగా క్షమాపమాసణ చెప్పాలని సంఘం నాయకులు డిమాండ్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఆర్‌వోల సంఘం మండల అధ్యక్షుడు కమలాకర్, శ్రీకాంత్, రవి, సదానందం, అనిల్, కుమారస్వామి పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న వీఆర్వోలు

దేవరుప్పులలో..

జనగామ, ఆంధ్రజ్యోతి (దేవరుప్పుల): మహబూబ్‌నగర్ జిల్లా ధర్మపురి వీఆర్వోపై పాషపై గ్రామసభలో జేసీ శివకుమార్‌రాయుడు దాడి చేసినందుకు నిరసనగా మండల రెవెన్యూ సిబ్బంది నల్లబాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంటనే జేసీపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, ఆర్ఐ భద్రయ్య, మున్నావార్, వీఆర్వోలు మాన్‌సింగ్, పరుష రాములు, మమత, రహమాన్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: మహబూబ్‌నగర్ జేసీ వీఆర్వోపై చేయిచేసుకున్న ఘటనకు నిరసనగా తరిగొప్పుల వీఆర్వోలు నిరసన వ్యక్తం చేశారు. మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు ఎల జయాలు ఆధ్వర్యంలో సోమవారం వీఆర్వోలు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. కార్యక్రమంలో వీఆర్వోలు అంజయ్య, కొంగరి రవి, కొయ్యడ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనగామ టౌన్‌లో..

జనగామ టౌన్: మహబూబ్‌నగర్ జిల్లాలో వీఆర్‌వో పై జేసీ దౌర్జన్యానికి నిరసనగా సోమవారం జనగామ జిల్లా వ్యాప్తంగా వీఆర్‌వోలు నల్లబ్యాడ్జీలతో నిరసనలు తెలిపారు. జనగామ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్‌వోల సంఘం జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఆందోళనలో నామాల పరుశురాములు, పెద్దపురం రమేష్, ప్రవీన్‌రెడ్డి, కాసర్ల రాజు, రెడ్డబోయిన రాజయ్య, సంధ్యారాణి, క్రాంతికుమార్, కృపాకర్ రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

‘గ్రామాల్లో బెల్ట్‌షాపులు మూసివేయాలి’

స్టేషన్ ఘన్‌పూర్ టౌన్: గ్రామాల్లో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులు తక్షణం మూసివేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు స్టేషన్ ఘన్‌పూర్ ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఉడుత రవి, కార్యవర్గ సభ్యుడు జి.కొండల్ రెడ్డి, మండల కార్యదర్శి ఎ.రాంనర్సయ్య మాట్లాడారు. బెల్ట్ షాపులు గ్రామాల్లో మద్యం దుకాణాల మాదిరిగానే నిర్వహిస్తూ ప్రతీ బాటిల్‌పై రూ.20 నుంచి రూ.30లు ఎక్కువ వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. మండల కేంద్రాల్లో సైతం ఇదే విధంగా ఎంఆర్‌పీ కంటే అధికంగా తీసుకోవడంతో పాటు సిండికేట్‌గా ఏర్పడి దోచుకుంటున్నారని ఆరోపించారు. ప్రజలు దోపిడీకి గురవుతున్నా, బెల్ట్ షాపులు, అధిక ధరలు అరికట్టాలని మండల సభలో చెప్పినా ఎక్సైజ్ సిబ్బంది పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. సమావేశంలో నాయకులు ఎం.రమేశ్, మల్లారెడ్డి, వి.రాజు, టి.మల్లయ్య, నరేందర్ పాల్గొన్నారు.

‘సీపీఐ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి’

జఫర్‌గడ్ : హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నేడు జరగనున్న సీపీఐ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని సీపీ మండల కార్యదర్శి ఎమ్డీ.జాఫర్ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సదస్సు వాల్ పోస్టర్‌లను సోమవారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్రా పాలకులతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న టీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పడానికి రాజకీయాలకతీతంగా ప్రజలు సీపీఐ రాష్ట్ర సదస్సుకు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.విజయ్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి జె.రమేష్, నాయకులు ఆర్.సత్తయ్య పాల్గొన్నారు.



జఫర్‌గడ్‌లో వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

మండలంలో మొక్కలకు నీరు పోసిన అధికారులు

జఫర్‌గడ్ : 3వ విడత హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలకు సోమవారం మండలంలోని అన్ని గ్రామాలలో అధికారులు నీరు పోశారు. ఈ సందర్భంగా మడలంలోని తిమ్మంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచ్ మంద రాజయ్య ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. మండలంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.మనోహరచారి, ఎంఈవో రాజెందర్‌గౌడ్, ఏవో పి. మురళి,పంచాయతీ కార్యదర్శిలు గోపాల్‌రెడ్డి, వీఆర్‌వో కమలాకర్, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుడికి విముక్తి

జనగామ ఆంధ్రజ్యోతి (రఘునాథపల్లి రూరల్) : మండల కేంద్రంలోని రేణుక వైన్స్ లో పనిచేస్తున్న ఎలిశాల అరుణ్(17) అనే బాల కార్మికుడికి బాలల సంరక్షణ విభాగం అధికారి పెద్దిన వెంకటస్వామి యాదవ్ సోమవారం తనిఖీ చేస్తుండగా సదరు బాలుడిని గుర్తించి వెట్టి చాకిరి నుండి విముక్తి కల్పించారు. కంచనపల్లి గ్రామానికి చెందిన అరుణ్ గత నెల రూ.7,000 నెలసరి వేతనానికి వైన్స్ యజమాని వెంకటయ్యతో మాట్లాడుకుని పని చేస్తున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు అతనికి పని నుండి విముక్తి కల్పించి, వరంగల్ బాలల సదన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్‌రావు తెలిపారు.

టీజీవీపీ జెండావిష్కరణ

జనగామ కల్చరల్: తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవీపీ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ ఆర్టీసీ చౌరస్తాలో సోమవారం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. టీజీవీపీ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టీజీవీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు తీగల సిద్దు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పిట్టల సురేశ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో దుబ్బాక అజిత్ గౌడ్, చింతల కనకరాజు, మైదం సాయి కుమార్, శ్రావణ్‌రామ్, రాజశేఖర్, ప్రవీణ్, సందీప్, చిన్ని పాల్గొన్నారు.

సబ్‌జైల్ హెడ్ వార్డర్‌కు వీడ్కోలు

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో హెడ్ వార్డర్‌గా పనిచేస్తున్న సీహెచ్ చంద్రారెడ్డి సోమవారం పదవీ విరమణ పొందగా ఘనంగా వీడ్కోలు పలికారు. జైలు సూపరింటెండెంట్ సత్తయ్య ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది సన్మానించారు.

విద్యార్థులకు నిఘంటువుల పంపిణీ

లింగాల ఘణపురం: లింగాల ఘణపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మురికి భిక్షపతి అనే వ్యక్తి రూ. 5వేల విలువైన తెలుగు ఇంగ్లీష్ డిక్షనరీ(నిఘంటువు)లను పంపిణీ చేశారు.

గీత కార్మికుడికి పరామర్శ

జనగామ, ఆంధ్రజ్యోతి : జిల్లాలోని వడ్లకొండ గ్రామానికి చెందిన గీత కార్మికుడు నామాల హరీశ్ తాటిచెట్టుపై నుంచి పడి తీవ్రంగా గాయపడి స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సోమవారం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు పరామర్శించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య పరామర్శించారు. కార్యక్రమంలో ఉప్పలయ్య, రవి, సత్తయ్య, యాదగిరి, చిన్నయాదగిరి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలు

లింగాల ఘణపురం: ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత సాధనకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు లింగాల ఘణపురంలో సోమవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో గట్టగల్ల శ్రీహరి, నర్సింగరావు, బర్రె మల్లేశ్, సందీప్, జుట్టు సాయిలు దీక్షలో పాల్గొనగా టీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బొల్లంపల్లి నాగేందర్, కారంపురి చంద్రయ్య, అంతగల్ల రాంచందర్, కాటం కుమారస్వామి సంఘీభావం తెలిపారు

రఘునాథపల్లిలో..

జనగామ, ఆంధ్రజ్యోతి (రఘునాథపల్లి): ఎస్సీ వర్గీకరణ పట్ల పాలక పక్షాలు నిర్లక్ష్యాన్ని వీడాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జేరిపోతుల సుధాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 12వ రోజు కొనసాగాయి. దీక్షలకు వీహెచ్‌పీఎస్ నాయకులు తాళ్లపల్లి కుమార్, స్వరూప, మమత సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యాదగిరి, అబ్బయ్య పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేపై బీఎల్‌వోలకు శిక్షణ

స్టేషన్ ఘన్‌పూర్: ఓటర్ల ఇంటింటీ సర్వేపై మండలంలోని బీఎల్‌వోలకు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. ఓటర్లను ట్యాబ్‌ల ద్వారా ఆన్‌లైన్ చేసేందుకు నిర్వహించే ఇంటింటి సర్వేలో ఎలాంటి నిబంధనలు పాటించాలి, ఫోటోలు ఎలా అప్‌లోడ్ చేయాలనే అంశాలపై బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. అనంతరం స్థానిక దళిత వాడలో నిర్వహించిన మాదిరి సర్వేను తహసీల్దార్ సదానందం, జిల్లా ఎలక్షన్ సూపరింటెండెంట్ వీరప్రకాశ్‌లు పరిశీలించారు. వారి వెంట మహిపాల్‌రెడ్డి, వీఆరోవ రాజయ్య, వీఆర్‌ఏ సువార్త ఉన్నారు.

‘స్కూల్ డ్రైవర్లకు రూ. 12,500 వేతనం ఇవ్వాలి’



స్కూల్ డ్రైవర్స్ సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

స్టేషన్ ఘన్‌పూర్: ప్రైవేటు స్కూల్ డ్రైవర్లకు నెలకు రూ. 12,500 వేతనం ఇవ్వాలని ఆ సంఘం అధ్యక్షుడు బైరగోని యాదగిరి, గౌరవ అధ్యక్షుడు తోట రమేష్‌లు డిమాండ్ చేశారు. సోమవారం గుండెబోయిన సతీష్ అధ్యక్షతన జరిగిన డ్రైవర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లకు రూ. 12,500ల నెలసరి వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పథకంలో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జంగిటి రాజు, గట్టు మొగిళి, కె.రవి, అనిల్, గట్టయ్య, శ్రీనివాస్, కోటి, నాగరాజు, పోషయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతములు కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.


మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంటులు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధు మిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్తరాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగవుతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ల బిందు మాధవ శర్మ

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ర్యాలీ



పాలకుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పాలకుర్తి : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తా నుంచి గుడివాడ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ యువతీ, యువకులు, విద్యార్థులు, మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని దీంతో ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సోమయ్య, ఎస్సై పద్మ తదితరులున్నారు.

నేడు జనగామకు విప్ వెంకటేశ్వర్లు, మంత్రి మహేందర్‌రెడ్డి

జనగామ, ఆంధ్రజ్యోతి : తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు జనగామలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని అధికార వర్గాలు తెలిపాయి. రవాణా శాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డితో కలిసి ఆర్టీసీ డిపో ఆవరణలో మొక్కలు నాటుతారు. అనంతరం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం ఐనాపూర్‌లో జరిగే గొర్రెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా కృష్ణమూర్తి



జనగామ, ఆంధ్రజ్యోతి(రఘునాథపల్లి) : పద్మశాలి సంఘం జనగామ జిల్లా ప్రచార కార్యదర్శిగా రఘునాథపల్లికి చెందిన చింతకింది కృష్ణమూర్తిని నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోశిక యాదగిరి, జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రచార కార్యదర్శిగా నియమితులైన కృష్ణమూర్తి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానన్నారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం సబ్సిడీలు అందించాలని విజ్ఞప్తి చేశారు.

'టీ మాస్ సభ సక్సెస్‌తో పాలకులకు భయం పట్టుకుంది'

జఫర్‌గఢ్ : టీ మాస్ సభ విజయవంతం కావడంతో పాలకులకు భయం పట్టుకుందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య అన్నారు. సోమవారం వారు ఇక్కడ మాట్లాడుతూ జూలై 28న జనగామలో జరిగిన టీ మాస్ సభను అడ్డుకోవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించ లేదన్నారు. సభకు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ప్రభుత్వంకు దిమ్మ తిరిగిందన్నారు. సమావేశంలో సుధాకర్, శ్రీనివాస్, పాషా, సాయిలు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా యాదగిరి



జనగామ, ఆంధ్రజ్యోతి(కొడకండ్ల) : గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కొడిదల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్రాధ్యక్షుడు ఎస్కే. యాకూబ్‌పాషా తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ సభ్యులు నిర్వహించిన జనగాం జిల్లా కమిటీ ఎన్నికకుగానూ పరిశీలకుడిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా ఈ. శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ తనను ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సభ్యులు మధు, శివ, ఉపేంద్రాచారి, భాస్కర్, ఆదర్శ, శ్రీనివాస్, రవికుమార్, రాము, ఆనంద్, మమత, స్రవంతి, అశోక్ పాల్గొన్నారు.

'హామీలు నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం'

జనగామ కల్చరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని పీడీఎస్‌యూ జనగామ జిల్లా ఇన్‌చార్జి అందె అశోక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించనున్నారు. కేజీ టు పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్యను తక్షణమే అమలుచేయాలని, విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్ల క్ష్య వైఖరి వీడకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కొయినేని వినయ్, కడకంచి కర్ణాకర్, పాకాల అజిత్, ఎండి.అజీస్, కె.ఎల్.రాజు, కె.రోహిత్‌రెడ్డి, మీన రాజు పాల్గొన్నారు.


పాకాల లింగం (ఫైల్)

ఆలీంపూర్ మాజీ సర్పంచ్ మృతి

బచ్చన్నపేట: మండలంలోని ఆలీంపూర్ మాజీ సర్పంచ్, టీడీపీ నేత పాకాల లింగం (44) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం సాయంత్రం నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలపటంతో వారు చికిత్స కోసం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్టు తెలిపారు. మృతుని కుటుంబాన్ని టీడీపీ జిల్లా అధ్యక్షులు కొండం మధుసూదర్‌రెడ్డి, సామాజిక సేవకులు ముక్కెర తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షులు మహేందర్‌గౌడ్, స్థానిక సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి, ఎంపీటీసీ దాసారం అరుణ శ్రీనివాస్, దేవి ఎల్లారెడ్డితో పాటు వివిధ పార్టీల నాయకులు నివాళులు అర్పించారు.

అనారోగ్యంతో వార్డు సభ్యురాలి మృతి


సరోజన (ఫైల్)

తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఒకటవ వార్డు సభ్యురాలు బట్టు సరోజన (46) అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం నెల రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్టు తెలిపారు. సరోజనకు భర్త పాపిరెడ్డి, ఇద్దరు కూతుర్లు, కొడుకు కనుకరాజు ఉన్నట్టు తెలిపారు.

ఖతర్నాక్ కి'లేడీ' ఆటకట్టు

ఫేస్‌బుక్‌లో మోసాలకు పాల్పడుతున్న మాయలేడి ప్రత్యూషరెడ్డి అరెస్టు

కానిస్టేబుల్‌గా చెప్పుకుంటూ పలువురి నుంచి డబ్బుల వసూళ్లు

రూ.24వేలు, ద్విచక్ర వాహనం, ఏడు సెల్‌ఫోన్లు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న డబ్బు, వస్తువులు



సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యూషను అరెస్టు చూపుతున్న పోలీసులు

వరంగల్ అర్బన్ క్రైం: పోలీసు కానిస్టేబుల్ పేరుతో ఫేస్‌బుక్‌లో పలువురిని బురిడీ కొట్టిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఓమాయలేడిని పోలీసులు ఎట్టకేలకు అరెస్టు చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన పోలెపల్లి ప్రత్యూషరెడ్డి ఫేస్‌బుక్‌ను ఆధారం చేసుకొని దర్జాగా మోసాలకు తెగబడిన వైనం ఆశ్చర్యం గొలుపుతోంది. తాను పోలీసు ఉద్యోగం చేస్తున్నానని... చాలా కష్టాల్లో ఉన్నానని... కొంత డబ్బు సహాయం చేస్తే తిరిగి కొద్ది రోజుల్లో ఇస్తానని నమ్మబలుకుతూ ఆమె అనేక మంది నుంచి డబ్బులు దండుకుని టోపీ పెట్టినట్టు తేలింది. బాధితుల ఫిర్యాదుతో హన్మకొండ సుబేదారి పోలీసులు సోమవారం ఆమెను అరెస్టు చేసి రూ.24వేల నగదుతో పాటు ద్విచక్రవాహనం, 7సెల్‌ఫోన్లు, రెండు పోలీసు యూనిఫాంలు, నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, ఏటీఎం కార్డులను స్వాధీనం చేసుకున్నారు.

హన్మకొండ సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో సీఐ అనుముల శ్రీనివాస్ సోమవారం మీడియా ముందు నిందితురాలిని ప్రవేశపెట్టి వివరాలను వెల్లడించారు. ఖమ్మంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యూష ఎంకాం పూర్తి చేసింది. ఆరు సంవత్సరాల క్రితమే ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేసి గోదావరిఖనికి చెందిన దళిత యువకుడిని ప్రేమవివాహం చేసుకుంది. ఆమె తల్లిదండ్రులు నిరాకరించడంతో హన్మకొండలో అద్దెకు ఉండేవారు. ఇద్దరి మధ్య కొన్ని రోజులకు వివాదం తలెత్తడంతో విడిపోయారు. ఆ తర్వాత విశాఖపట్నంకు చెందిన ఈశ్వర్‌రావును ప్రేమ వివాహం చేసుకుంది. ఇద్దరు వరంగల్‌కు వచ్చారు. ఈ క్రమంలో ప్రత్యూష సులభంగా డబ్బు సంపాదించే దారులను వెతకడం మొదలుపెట్టింది.

మోసాల పరంపర..

ఫేస్‌బుక్‌లో ముందుగా విశాఖపట్నంకు చెందిన సుబ్బు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆర్పీఎఫ్‌లో ఎస్‌ఐగా పరిచయం చేసుకున్నాడు. వాస్తవానికి అతడు కూడా నిరుద్యోగే. డబ్బు సులువుగా సంపాదించేమార్గం కావాలని ప్రత్యూష కోరడంతో నకిలీ పోలీసు అవతారం ఎత్తితే సరిపోతుందని సలహా ఇచ్చాడు. దీంతో ఆమె నకిలీ పోలీసు అవతారం ఎత్తి ఫేస్‌బుక్‌లో మోసాలకు తెరతీసింది. బాపూజీ నగర్‌లో తెలిసినవారి సహాయంతో ఆధార్‌కార్డు తీసుకుంది. ఫేక్ అడ్రస్‌పై ద్విచక్ర వాహనం కొనుగోలు చేసింది. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని సుబేదారి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్నట్టు రెండు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులు, రెండు పోలీసు యూనిఫాంలను తీసుకుంది. అనేక మందికి ఫ్రెండ్ రిక్వెస్టులు పంపుతూ ఫ్రెండ్స్‌ను చేసుకునేది. అడిగిన వారికి సెల్ నెంబర్లు ఇస్తూ చనువుగా మాట్లాడేది. కొద్దిరోజులకు తనకు రోడ్డు ప్రమాదం జరిగిందని, ఆస్పత్రికి వెళ్లేందుకు డబ్బులు అవసరం ఉన్నాయని నమ్మిస్తూ అర్జెంట్‌గా డబ్బులు కావాలని నమ్మించేది. ఇలా రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా మంది వద్ద డబ్బులు గుంజినట్టు సీఐ చెప్పారు.

జగిత్యాల జిల్లా పెగడపెల్లికి చెందిన బొమ్మెన అనిల్ దుబాయ్‌లో ఉంటున్నాడు. అతడితో ప్రత్యూషరెడ్డి తాను సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నానని పరిచయం చేసుకుంది. కొద్ది రోజుల తర్వాత రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలిందని మెడికల్ కట్టుకట్టుకుని డబ్బులు సహాయం చేయాలని ఫేస్‌బుక్‌లో నమ్మించింది.దీంతో అనిల్ మానవతా హృదయంతో తన తమ్ముడు స్వామి అకౌంట్‌లో డబ్బులు వేసి వెస్ట్రన్ మనీ ట్రాన్స్‌ఫర్ నుంచి డ్రాచేసి ఆర్ట్స్ కళాశాల వద్ద రెండు మాసాల క్రితం రూ.70వేల నగదును ఇచ్చాడు. అయితే వాయిదా ప్రకారం డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో పాటు సెల్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో వారికి అనుమానం వచ్చింది.

ఈ ఘటనపై జూలై 8న అనిల్ సోదరుడు స్వామి సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు చాలా రోజుల పాటు దర్యాప్తు చేసి చివరికి సోమవారం అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిజం ఒప్పుకోవడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రత్యూషరెడ్డి నుంచి సుమారు రూ.2లక్షల సొత్తు, నగదుతో పాటు ఏటీఎం కార్డులు, రెండు నకిలీ పోలీసు గుర్తింపు కార్డులను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితురాలిని రిమాండుకు తరలిస్తున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌ఐ సతీష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యూష వలలో పోలీసులు..!



ఫేస్‌బుక్ ఆధారంగా రెండు ఏటీఎంల ద్వారా డబ్బులు వాడుకుంటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో చాలా మందిని మోసం చేసినట్టు పోలీసులు కనుగొన్నారు. ప్రధానంగా పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, బ్యాంకు సిబ్బంది పడ్డట్టు పోలీసులు గుర్తించారు. కానీ, విచారణాధికారులు విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డట్టు తెలుస్తోంది. స్నేహం చేసిన వారితో కలివిడిగా ఉండి ఫొటోలు, వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడేదని పోలీసుల విచారణలో వెల్లడించినట్టు సమాచారం. పోలీసు అధికారుల పిస్తోల్‌తో ఫొటోలు దిగడం, స్పెషల్ పార్టీ పోలీసుల ఎస్‌ఎల్‌ఆర్ గన్స్ పట్టుకుని ఫొటోలకు ఫోజులివ్వడంపై పోలీసులు సాక్ష్యాలు సేకరించారు. ఫేస్‌బుక్‌లో 1,275 మంది స్నేహితులు ఉన్నట్టు ప్రత్యూష స్వయంగా పేర్కొంది.

పోలీసులకు దొరికిన సమయంలో విశాఖపట్నంలోని ఆమె గదిలో ఏడు సెల్‌ఫోన్లు, 30 సిమ్‌కార్డులు లభించినట్టు విశ్వసనీయ సమాచారం. సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్టు స్నేహితుల ద్వారా తెలుసుకుని హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో పర్యటిస్తూ టెక్నాలజీకి సైతం చిక్కకుండా తప్పించుకుని తిరిగినట్టు పోలీసులు వెల్లడించారు.డైరెక్టు సెల్ నుంచి వాట్సాప్, ఫేస్‌బుక్ వాడితే పోలీసులకు బుక్ అవతామని గుర్తించి ఒక సెల్ నుంచి సిమ్ కార్డు లేకుండా మరో సెల్‌తో నెట్‌వర్క్‌ను వినియోగించింది. విశాఖపట్నంలో ఫ్రీ వైఫై ఉన్న ప్రదేశానికి చేరుకుని సోషల్ మీడియాను వాడుకునేది. 22 రోజులుగా సుబేదారి పోలీసులకు కొరకరాని కొయ్యగా మారింది. చివరికి పోలీసు సైబర్ శాఖ సహాయంతో విశాఖపట్నంలోని గోదావరి కాలనీలో అరెస్టు చేసి తీసుకొచ్చినట్టు సమాచారం. ఇంకా ప్రత్యూషరెడ్డితో ఎవరికి సంబంధాలు ఉన్నాయి? ఎన్ని బ్యాంకుల్లో అకౌంట్స్ కలిగి ఉందనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు సమాచారం.

'వరంగల్ జిల్లా' వైపే మొగ్గు?

■ ఆంధ్రజ్యోతి, వరంగల్ రూరల్

రూరల్ జిల్లా రద్దు అవుతుందని ప్రచారం

కలెక్టరేట్‌కు ఇబ్బందిగా భౌగోళిక స్వరూపం

జయశంకర్‌లో కలుస్తామంటున్న 'పరకాల'

సీఎం తుది నిర్ణయంపైనే అందరి చూపు..

వరంగల్ రూరల్ జిల్లా కలెక్టరేట్ కొట్లాట అసలుకే మోసం తెచ్చేలా మారింది. రూరల్ జిల్లా కలెక్టరేట్ అంశంపై చర్చ జరుగుతుండగానే.. పూర్తిగా జిల్లానే రద్దు చేసి తమను సమీప జిల్లాలో కలపాలనే డిమాండ్ ముందుకు రావడం కలకలం రేపుతోంది. గత ఏడాది అక్టోబర్‌లో నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలు, వర్ధన్నపేట నియోజకవర్గంలోని రెండు మండలాలు, పరకాలలోని ఐదు మండలాలు, పాలకుర్తిలోని ఒక మండలం, భూపాలపల్లిలోని ఒక మండలంతో మొత్తం 15 మండలాలతో కలిపి వరంగల్ రూరల్ జిల్లాను ఏర్పాటు చేశారు.

జిల్లా ఆవిర్భావం నుంచే పాత పరకాల తాలుకాను రెవెన్యూ డివిజన్‌గా చేయాలంటూ ఆందోళనలు కొనసాగుతూ వస్తున్నాయి. ప్రస్తుతం రూరల్ కలెక్టరేట్‌ను అర్బన్ జిల్లాలో ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్న నేపథ్యంలో పరకాలను జయశంకర్ జిల్లాలో కలపాలంటూ స్థానిక నేతలు కొత్త వాదనను ముందుకుతెచ్చారు. పరకాలలో కలెక్టరేట్ ఏర్పాటు కాకపోవడం, రెవెన్యూ డివిజన్ డిమాండ్ బలంగా ఉండడంతో పరకాలను రెవెన్యూ డివిజన్ చేస్తూ రూరల్ జిల్లా నుంచి వేరు చేసి జయశంకర్ జిల్లాలో కలపాలని ఎమ్మెల్యే ధర్మారెడ్డి సైతం ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది. వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని వరంగల్ రూరల్ జిల్లాలో కలిపి, పరకాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కలిపితే సమస్య సద్దుమణిగిపోతుందని వాదిస్తున్నారు.

అయితే ఈ మార్పులు జరిగితే రాయపర్తి మండలం జనగామ జిల్లాకు, శాయంపేట మండలం జయశంకర్ జిల్లాకు, నెక్కొండ, ఖానాపురం మండలాలు మానుకోటకు వెళ్లే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. జిల్లాలో మిగిలిన నర్సంపేటను వరంగల్ అర్బన్‌లో కలుపడం ద్వారా వరంగల్ ఒకటే జిల్లాగా మార్చవచ్చనే ప్రచారం జోరందుకుంది.

మొదటి నుంచే సమస్య..

కొత్త జిల్లాల ఆవిర్భావం నాటి నుంచే వరంగల్ రూరల్ జిల్లా మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఉమ్మడి వరంగల్ జిల్లాను ఐదు భాగాలుగా చేయడం తథ్యమని భావించిన తరుణంలో నగరం కేంద్రంగా వరంగల్, హన్మకొండ జిల్లాలు ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ తొలి ముసాయిదాను ప్రభుత్వం విడుదల చేసింది. నేతల మధ్య ఆధిపత్య పోరు కారణంగా ఆ ప్రతిపాదన వెనక్కిపోయింది. ఆ తర్వాత వరంగల్ అర్బన్, రూరల్ జిల్లాలు తెరపైకి తెచ్చి రూరల్ జిల్లాకు కేంద్రం ఎక్కడో పేర్కొనకుండానే జిల్లా ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదే అధికార పార్టీకి పెద్ద తలనొప్పిని తెచ్చిపెట్టింది. జిల్లా కేంద్రాన్ని తమ దగ్గర ఏర్పాటు చేయాలంటే... తమ దగ్గరంటూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నేతలు, సంఘాలు విడిపోయి నెల రోజులుగా ఆందోళనలను తీవ్రతరం చేశారు.

జిల్లాలో పరిస్థితి చేయి దాటిపోయేలా ఉందనే విషయాన్ని గ్రహించిన అధినేత సమస్యను సద్దుమణిగేలా చేసేందుకు ప్రయత్నం చేశారు. రూరల్ కలెక్టరేట్‌ను అర్బన్ జిల్లాలోనే కొనసాగించేందుకు రంగం సిద్ధం చేశారు. ఒకే నగరంలో రెండు కలెక్టరేట్లు ఉండడం మూలంగా రెండు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో కేసీఆర్ ఆ దిశగా ఆలోచన చేశారు. అర్బన్ జిల్లాలోని లక్ష్మీపురం రెవెన్యూ గ్రామ శివారులోని ఆజంజాహి మిల్లుకు సంబంధించిన 27 ఎకరాల స్థలంలో కలెక్టరేట్ నిర్మించడానికి రూరల్ జిల్లా ఎమ్మెల్యేలు, నేతలంతా సరే అనడంతో సీఎం కేసీఆర్ సైతం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

రహస్యంగా సర్వే..

ఆజంజాహిలో కలెక్టరేట్ నిర్మించడానికి జిల్లా నేతలంతా సమ్మతించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా మళ్లీ సమస్య మొదటికి తెచ్చింది. అర్బన్‌లోని తూర్పు నియోజకవర్గాన్ని కలిపే అంశం తెర మీదకి రావడంతో హన్మకొండ ప్రాంతంలోని కొన్ని సంఘాలు ఆందోళన బాట పడతామంటూ బయలుదేరారు. వరంగల్ నగరంలోని నేతలు మాత్రం కలెక్టరేట్ రావడం ద్వారా అభివృద్ధి చెందుతుందని అంటుండగా, దీన్ని మళ్లీ రచ్చ చేసి లబ్ధి పొందడానికి కొందరు ప్రయత్నం చేస్తున్నట్టు నిఘా సంస్థలు నివేదికలో పేర్కొన్నట్టు తెలిసింది. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రెండు రోజులుగా నిఘా సంస్థలు, వరంగల్ రూరల్ జిల్లాలో ఈస్ట్‌ను కలిపితే ఎలా ఉంటుందనే అంశంపై సర్వే చేసినట్టు తెలిసింది. ఈ సర్వేలో ఈస్ట్‌తో కూడిన జిల్లాకు అనుకూలంగానే రావడంతో ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్టు తెలిసింది.

మంథని ఎమ్మెల్యే సతీమణికి గాయాలు

కమలాపూర్ బ్రిడ్జి వద్ద

పుట్ట శైలజ వాహనాన్ని ఢీకొన్న లారీ

కృష్ణకాలనీ(భూపాలపల్లి): మంథని ఎమ్మెల్యే సతీమణి, మంథని మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్ట శైలజ ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్పగాయాలకు గురయ్యారు. వివరాలిలా ఉన్నాయి. వరంగల్‌లో బంధువుల వివాహానికి ఆదివారం హాజరైన ఆమె రాత్రి తిరుగు ప్రయాణమైంది. ఈ క్రమంలో భూపాలపల్లి సమీపంలోని కమలాపూర్ బ్రిడ్జి వద్దకు చేరుకోగానే ఆమె ప్రయాణిస్తున్న వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో ఒక్కసారిగా పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో నుంచి శైలజతో పాటు డ్రైవర్ మహేష్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.



ప్రమాదానికి గురైన పుట్ట శైలజ వాహనం

బైక్‌తో భార్యను ఢీకొట్టి హతమార్చిన భర్త

ములుగు టౌన్ (జయశంకర్ జిల్లా) : అనుమానమే పెనుభూతమై ఓనిండు ప్రాణాన్ని బలితీసుకుంది. కడవరకు కంటికి రెప్పలా కాపాడుకుంటూ కలిసి జీవిస్తానని ప్రమాణం చేసిన భర్త ద్విచక్ర వాహనంతో ఢీకొట్టి భార్యను కడతేర్చిన సంఘటన ములుగులో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్ రూరల్ జిల్లా నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన బొంతలయాదయ్య-సుమలతకు ఆరేళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు పిల్లలు కలిగారు. బతుకు దెరువు కోసం గత ఏడాది ములుగుకువచ్చిన దంపతులు ఎస్ఎస్ బ్రాం దీ షాపు సమీపంలో చిన్న హోటల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

అయితే భర్త యాదగిరి అనుమానంతో సుమలతను నిత్యం వేధిస్తుండేవాడు. ఇరువురి మధ్య జరుగుతున్న గొడవలతో గత కొన్ని మాసాలుగా దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం యాదగిరి భార్య సుమలతకు ఫోన్ చేసి తాను పురుగుల మందు తాగానని అనడంతో వెంటనే ఏరియా వైద్యశాలకు వెళ్లి విచారించింది. అక్కడ యాదగిరి లేకపోవడంతో తమ హోటల్‌కు వెళ్తుండగా పోలీస్ స్టేషన్ సమీపంలోకి రాగానే ఆ పరిసరాల్లో కాపు కాసిన యాదగిరి ద్విచక్ర వాహనంపై అతి వేగంగా వచ్చి సుమలతను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ సుమలతను 108 వాహనంలో స్థానిక ఏరియా వైద్యశాలలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స చేస్తుండగా సుమలత మృతి చెందింది. ఈ ఘటనపై ములుగు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సుమలత మృతదేహం

అన్నీ ఇచ్చేది చెట్టమ్మ తల్లి

చెట్లతోనే మానవాళి మనుగడ

శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్

ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాల సర్పంచ్‌లకు స్వామిగౌడ్ అభినందన

గీసుగొండ (వరంగల్ రూరల్ జిల్లా) : అడగనిదే అమ్మ కూడా అన్నం పెట్టదు... కానీ, అడగకుండానే అందరికి అన్నీ ఇచ్చేది చెట్టమ్మ తల్లి అని శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. మండలంలోని ఆదర్శ గ్రామమైన ఎలుకుర్తి హవేలిలో సోమవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటి రూ.10 లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్వామిగౌడ్ పాల్గొని మాట్లాడారు.

చెట్లతోనే మానవాళి మనుగడ కొనసాగుతందని వాటి ప్రాముఖ్యతను వివరించారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం బంగారు తెలంగాణ కోసం మూడో విడత హరితహారం ద్వారా ఈ సంవత్సరం 4కోట్ల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో ప్రతీ ఒక్కరు భాగస్వాములై పది మొక్కలు నాటాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా నిలుస్తున్న ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాలకు తన నిధులనుంచి రూ.5లక్షల చొప్పున మంజూరు చేయిస్తానని స్వామిగౌడ్ హామీ ఇచ్చారు. ఎలుకుర్తి, ఆరెపల్లి గ్రామాల సర్పంచ్‌లు భీమగాని సౌజన్య, తుమ్మనపల్లి శ్రీనివాస్‌ను అభినందించారు. రాజకీయాలతో ప్రమేయం లేకుండా గ్రామాల అభివృద్ధికి ప్రజలందరు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, బేవరేజస్ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు కారెం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఎంప్లాయీస్ జాక్ సుబ్బారావు, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు రత్నవీరాచారి, ఎంపీపీ ముంత కళావతి, జడ్పీటీసీ ఆంగోతు కవిత, వైస్‌ఎంపీపీ కామని భాస్కర్, సర్పంచ్‌లు భీమగాని సౌజన్య, శ్రీనివాస్, ఎంపీడీవో సాయిచరణ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీవో మోహన్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు సద్ది తిరుపతిరెడ్డి, కక్కెర్ల శ్రీనివాస్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలీస్ ధర్మారావు, కార్యదర్శి పుండ్రు జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా, నిరక్షరాస్యత నిర్మూలన కోసం ఎనిమిదేళ్లుగా పని చేస్తున్న సాక్షరభారత్ మండల, గ్రామ కోఆర్డినేటర్ల వేతనాలు పెంచాలని కోరుతూ ఆ సంఘం నాయకులు మండలి చైర్మన్ స్వామిగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇందులో వేల్పుల సురేష్, గోపి తదితరులు ఉన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్

జయశంకర్ జిల్లా ఇన్‌చార్జి డీఈవోగా గౌతమ్

ములుగు సబ్ కలెక్టర్‌కు అదనపు బాధ్యతలు

భూపాలపల్లిటౌన్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి విద్యాశాఖాధికారిగా ములుగు సబ్ కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టర్ మురళి ఆదేశాలతో ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన వరంగల్ రూరల్ జిల్లా డీఈవో నారాయణరెడ్డి ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పుకుని సబ్ కలెక్టర్‌కు చార్జి అప్పగించారు. దీంతో సోమవారం నుంచి సబ్ కలెక్టర్ వీపీ గౌతమ్ అదనంగా విద్యాశాఖ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. నారాయణరెడ్డి రూరల్ జిల్లాలో పనిచేస్తూ ఇక్కడికి రావడానికి పనిభారంగా ఉండడంతో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ఇబ్బందికరంగా మారింది. దీంతో కలెక్టర్ మురళి ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు.



వీపీ గౌతమ్

కుటుంబ తగాదాలతో వ్యక్తి ఆత్మహత్య

దహన సంస్కారాల కోసం ముందే రూ.25వేలు డ్రా

చనిపోతున్నానని తండావాసులకు చెప్పిన నర్సింహ

గూడూరు రూరల్(మహబూబాబాద్ జిల్లా) : గూడూరు మండలం మచ్చర్ల గ్రామ శివారు రేగడితండాకు చెందిన బానోత్ నర్సింహ (50) అనే వ్యక్తి కుటుంబ తగాదాలతో సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బానోత్ నర్సింహ, భార్య రాజమ్మ, కుమారులు నాగుర్ బాబు, దేవీలాల్‌ల మధ్య కొంతకాలంగా తగాదాలు జరుగుతున్నాయి. మూడు రోజుల క్రితం కొడుకులు తనను పట్టించుకోవడం లేదని నర్సింహ గూడూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో కోపోద్రిక్తులైన భార్య రాజమ్మ, చిన్న కుమారుడు దేవీలాల్ ఘర్షణ పడి చేయి చేసుకున్నారు. ఇదిలా ఉండగా నేను చనిపోతున్నానని గ్రామంలో పలువురికి చెప్పి బ్యాంకు నుంచి రూ.25వేలు డ్రా చేశాడు. దహన సంస్కారాల కోసం ఉపయోగించే సామగ్రి, బ్యాంకులో విడిపించిన డబ్బులను తీసుకుని నేరుగా ఇంటికి వెళ్లి కేసముద్రంలో ఉండే కూతురు భర్త లక్‌పతికి చనిపోతున్నానని, బీరువాలో ఉన్న డబ్బులు దహన సంస్కారాలకు వినియోగించాలని తెలిపాడు. దీంతో అల్లుడు లక్‌పతి తండాకు వచ్చేసరికి నర్సింహ ఉరేసుకున్నారు. ఈ సమాచారాన్ని అల్లుడు కుటుంబ సభ్యులకు చేరవేశాడు. ఈ ఘటనపై పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.



నర్సింహ మృతదేహం

నేడు రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి పర్యటన

మట్టెవాడ(వరంగల్) : వరంగల్ అర్బన్ జిల్లాకు మంగళవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి రానున్నారు. నగరంలో జరిగే హరితహారం, ప్రపంచ ఆటో డ్రైవర్ల బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఉదయం 8.30 గంటలకు జనగామ రవాణా శాఖ కార్యాలయంలో హరితహారంకార్యక్రమంలో మొక్కలు నాటుతారు. ఉదయం 11 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. 11.45 గంటలకు వరంగల్ అర్బన్ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో హరితహారం కార్యక్రమంలో పాల్గొంటారు. 12.30 గంటలకు ఆర్టీసీ జోనల్ స్టాఫ్‌ట్రైనింగ్ కార్యాలయంలో మొక్కలు నాటుతారు. ఒంటిగంటకు ఆటోడ్రైవర్ల బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు వరంగల్ రూరల్ జిల్లాలోని నర్సంపేటలో హరితహార కార్యక్రమంలో పాల్గొంటారు.

రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాట్లు

మంత్రి మహేందర్‌రెడ్డి మొదటి సారిగా వరంగల్ రవాణా శాఖ కార్యాలయానికి రానున్నారు. ఇందుకుసంబంధించి కార్యాలయ ఆవరణలో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలను మంత్రి నాటనున్నారు. కార్యాలయంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీటీసీ శివలింగయ్య తెలిపారు.

గాంధీ ఆస్పత్రి లో బాలిక ప్రసవం

హైదరాబాద్ : చదువుకోవాల్సిన బాలిక తల్లి అయింది. పెళ్లి చేసుకుంటానని బాలుడు మోసం చేయడంతో గాంధీ ఆస్పత్రిలో శిశువుకు సోమవారం జన్మనిచ్చింది. ఆస్పత్రి సిబ్బంది అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుసకు మేనబావ అయిన బాలుడిపై కేసు నమోదు చేశారు. వరంగల్ జిల్లాకు చెందిన బాలిక తల్లిదండ్రులు వెంకటాపురం వచ్చి నివసిస్తున్నారు. బాలిక ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. మేనమామ కుమారుడు ఆమెపై కన్నేసి మాయమాటలు చెప్పి అత్యాచారం చేశాడు. తాము బంధువులమని.. బాలికను వివాహం చేసుకుంటామని.. కేసు నమోదు చేయవద్దని మైనర్ల తల్లిదండ్రులు పోలీసులను కోరారు.

కలెక్టరేట్ కోసం కొనసాగుతున్న ఆందోళనలు

వర్ధన్నపేటలో ఆరో రోజుకు చేరిన దీక్షలు ● నర్సంపేటలో టీడీపీ ఒక రోజు దీక్ష

వరంగల్ రూరల్, ఆంధ్రజ్యోతి : వరంగల్ రూరల్ జిల్లాలో కలెక్టరేట్ ఏర్పాటు విషయమై ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేటలో అఖిలపక్షం చేపట్టిన దీక్షలు ఆరో రోజుకు చేరాయి. నియోజకవర్గంలోని మామునూరు వద్ద కలెక్టరేట్ నిర్మాణం చేపట్టాలంటూ వర్ధన్నపేటలో దీక్షలు కొనసాగుతుండగా సోమవారం టీడీపీ నాయకులు తూళ్ల కుమారస్వామితో కలిసి సందర్శించి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లా కేంద్రాన్ని నగర శివారులోని మామునూరు, తిమ్మాపూర్ ప్రాంతాల్లోనే ఏర్పాటు చేయాలన్నారు. దీంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అభిప్రాయ సేకరణ జరపకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ జిల్లాల విభజన చేసి ఆటలాడుకుంటుందన్నారు. అలాగే జిల్లా కేంద్రాన్ని నర్సంపేటలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో సోమవారం ఒక రోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు మామిండ్ల మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట డివిజన్ కేంద్రంతో పాటు పర్యాటక, విద్యా కేంద్రంగా ఉందన్నారు. జిల్లా పరిధిలోని అన్ని మండలాలకు నర్సంపేట కేంద్రంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాజకీయంగా ఆలోచించకుండా అన్ని ప్రాంతాలకు కేంద్రమైన నర్సంపేటలో జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.



శిక్షణ పొందిన ఆశావర్కర్లకు సర్టిఫికెట్లను అందిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

'కాన్పుల సంఖ్య పెంచాలి'

జనగామ, ఆంధ్రజ్యోతి: ఆశావర్కర్లు ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పుల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్నకుమారి సూచించారు. ఆశావర్కర్లకు వారంరోజుల పాటు స్థానిక దయానిలయంలో జరిగిన శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం సోమవారం జరిగింది. విధుల నిర్వహణ, నైపుణ్యత, మాతాశిశు సంరక్షణ, అంటువ్యాధులు, తదితర అంశాలపై శిబిరంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశావర్కర్లు విధి నిర్వహణ పట్ల జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ కోఆర్డినేటర్ అన్నమ్మ, ఫెసిలిటేటర్లు విమల, భాగ్యలక్ష్మి, వనజ పాల్గొన్నారు.

ప్రమాదాలను నివారించాలి: సీఐ

స్టేషన్‌ఘన్‌పూర్: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు సహకరించాలని సీఐ రావుల నరేందర్ అన్నారు. మండల కేంద్రంలోని బస్‌స్టేషన్, గాంధీ చౌరస్తాలో సోమవారం రాత్రి బ్రీతింగ్ అన్‌లైజర్‌తో వాహన చోదకులను తనిఖీ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడుపవద్దని, రోడ్డు నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని ఆయన సూచించారు.

ఆటోలే ఆధారం

- దినసరి ఆదాయం.. నిత్యపోరాటం
- జీవనోపాధి పొందుతున్న నిరుద్యోగులు
- నేడు ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం



రఘునాథపల్లి ఆటో డ్రైవర్లు

జనగామ, ఆంధ్రజ్యోతి (రఘునాథపల్లి): "సార్, ఆటో.. ఎక్కడికెళ్లాలి" మనం రోడ్డెక్కగానే వినిపించే మాట ఇది. ప్రయాణికులను చిరునవ్వుతో పలకరిస్తూ.. సురక్షితంగా గమ్యం చేరుస్తూ అందరి ఆదరాభిమానాలు పొందుతున్న ఆటోవాలాలు.. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు తమ పిల్లలకు రావద్దనే లక్ష్యంతో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చుకొని వారి పిల్లలు అత్యుత్తమ స్థాయికి ఎదగడానికి అహర్నిషలు కష్టపడుతుంటారు. ఎంతో కొంత చదువుకొని, స్థిరాస్తులు అంతగా లేనివారు ఈ రంగంలో ఉపాధి పొందుతుంటారు. సీజన్, అన్‌సీజన్‌తో సంబంధం లేకుండా రోజువారీ ఆదాయానికి ఇది సులువైన మార్గం. కాకపోతే దినసరి ఆదాయం.. నిత్య పోరాటం.. అన్నట్టు ఉంటంది వీరి ఆర్థిక పరిస్థితి. ప్రతీ రోజు ఆదాయం వచ్చినా రాకపోయినా అదే వృత్తిని నమ్ముకుని దశాబ్ధాల కాలంగా కుటుంబాన్ని పోషించుకుంటూ, పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తున్నావారు ఎందరో ఉన్నారు. మంగళవారం ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లిలో పలువురు ఆటో డ్రైవర్లను 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. మనోగతం వారి మాటల్లోనే..

కొడుకుకు పోలీస్ శాఖలో ఉద్యోగం వచ్చింది..



మరికూకల సోమనాథం, రఘునాథపల్లి

నేను 34 సంవత్సరాల నుంచి ఆటో నడిపిస్తూ కుటుంబ సభ్యులను పోషిస్తున్నాను. మొదట్లో రఘునాథపల్లి నుంచి జనగామ వరకు నడిచేవి. అప్పుడు 6 ఆటోలు మాత్రమే ఉండేవి. అప్పట్లో లీటర్ డీజిల్‌కు రూ.15 మాత్రమే ఉండేది. ఆటో ద్వారా వచ్చిన ఆదాయంతోనే కుటుంబాన్ని పోషిస్తూ నా లాంటి కష్టం నా కొడుకుకు రావద్దనే లక్ష్యంతో వాడిని కష్టపడి చదివించాను. అనుకున్నట్టుగానే కొడుకుకు పోలీస్ శాఖలో ఉద్యోగం వచ్చింది. అయినా ఇప్పటికీ నేను ఆటో నడపడం మానుకోలేదు.

కూతురు సింగపూర్‌లో ఉద్యోగం చేస్తోంది..



గాదె అంథోనిరెడ్డి, రఘునాథపల్లి

పిల్లలను చదివించి అత్యుత్తమ స్థాయికి చేర్చాలనే లక్ష్యంతోనే 17 సంవత్సరాల నుంచి ఆటో నడుపుతున్నాను. కొడుకు దీపక్‌రెడ్డి ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. కూతురు దీప్తి హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తి చేసి సింగపూర్‌లో ఉద్యోగం చేస్తోంది. నేను పడ్డకష్టాలు మా పిల్లలకు రావద్దని కోరుకున్నాను. ఇప్పటికీ ఆటో నడుపుతూనే జీవన గమనాన్ని కొనసాగిస్తున్నాను.

ప్రభుత్వం సబ్సిడీపై ఆటోలు అందించాలి..



అడ్డూరి శ్రీనివాస్, రఘునాథపల్లి

ఆటోనే నమ్ముకొని 22 సంవత్సరాల నుంచి జీవనోపాధి పొందుతున్నాను. కొడుకు, కూతురిని ఉన్నత చదువులు చదివించడానికే ప్రాధాన్యమిస్తున్నాను. డ్రైవర్లకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీపై ఆటోలు అందించాలి. 50 సంవత్సరాలు దాటిన ఆటో డ్రైవర్లకు ఆసరా పింఛన్ మంజూరు చేయాలి. ఆటోలకు ఇన్సూరెన్స్ ప్రీమియం రద్దు చేయాలి.

19 ఏళ్లుగా ఉపాధి పొందుతున్నాను..



కర్రె రవి,రఘునాథపల్లి

ఆటో నడుపుతూ 19 సంవత్సరాల నుంచి జీవనోపాధి పొందుతున్నాను. ఆటోద్వారా లభించే ఆదాయంతో కుటుంబ పోషణ భారమైనప్పటికీ నేను ఎదుర్కొంటున్న కష్టాలు నా పిల్లలకు రావద్దని నిర్ణయించుకున్నాను. ఆ మేరకు నా కూతురు శిరీషను ఇంజనీరింగ్, కొడుకు వంశీని పాలిటెక్నిక్ చదివిస్తున్నాను. ఆటో వాలాల కుటుంబాలకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి.

కరువు పోవాలంటే మొక్కలు నాటాలి

- శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు

బచ్చన్నపేట: కరువును పారద్రోలాలంటే మొక్కలు నాటడం ఒక్కటే మార్గమని శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని కేశిరెడ్డిపల్లి పాఠశాలలో డీపీవో రవికుమార్, డీఆర్‌డీవో మేకల జయచంద్రారెడ్డితో కలిసి హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకశాతం మాత్రమే అడవి ఉన్న ఈ ప్రాంతంలో వర్షాలు కురవక కరువు తాండవిస్తోందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు మొక్కలు నాటి హరితవనం కోసం కృషి చేస్తూ, మరోవైపు కరువు బారిన పడ్డ రైతులను ఆదుకునేందుకు పలు చర్యలు చేపట్టిందన్నారు. గోదావరి జలాలతో ఈ ప్రాంతంలోని చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మొక్కలు నాటగానే ప్రయోజనం ఉండదని వాటిని సంరక్షించేందుకు చేపట్టే చర్యలు ముఖ్యమని అన్నారు. రెండు విడుతలుగా సాగిన హరితహారానికి భిన్నంగా మూడో విడతలో నాటిన మొక్కలన్ని కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న శాసనమండలి విప్, డీపీవో, డీఆర్‌డీవో

హెచ్‌ఎం ఉద్యోగ విరమణకు హాజరైన విప్..

బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం చారగొండ నర్సిరెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సిరెడ్డి పనిచేసిన చోటల్లా విద్యార్థులు, గ్రామస్థుల అభిమానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఆయన సేవలు ప్రజలకు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో టీడీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అలీం, అంజనేయులు, టీఆర్ఎస్ నేతలు ఇర్రి రమణారెడ్డి, బోడిగం చంద్రారెడ్డి, ఎంపీటీసీ గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రావణబోయిన బాల్‌నర్సయ్య, గంగం సతీష్‌రెడ్డి, మల్లవరం రమేశ్‌రెడ్డి, కాపర్తి హరిప్రసాద్, గాలి తిరుపతి, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రతీ విద్యార్థి మొక్కలు నాటాలి: ఏసీపీ

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతీ విద్యార్థి పది మొక్కలు నాటి కాపాడాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ పుల్లా సంజీవరావు అన్నారు. హరితహారంలో భాగంగా మండలంలోని నమిలిగొండ శివారులోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ మాట్లాడుతూ ఉద్యమంలా సాగుతున్న హరితహారంలో నాటే ప్రతీ మొక్కను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో సీఐ రావుల నరేందర్, సొసైటీ ఛైర్మన్ గట్టు రమేష్, టీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తాటికొండ సురేష్‌కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

తరిగొప్పుల: 'ఆంధ్రజ్యోతి' మినీలో 'నిర్లక్ష్యం నీడన హరితహారం మొక్కలు' అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారుల నుంచి స్పందన లభించింది. నర్సాపూర్ గ్రామంలో పంచాల్సిన హరితహారం మొక్కలు అధికారుల నిర్లక్ష్యం వల్ల పంపిణీకీ నోచుకోక మొక్కలు పాడైపోవడంతో ఆంధ్రజ్యోతి కథనాన్ని ప్రచురించింది. విషయం తెలుసుకున్న మండల స్పెషల్ అధికారి పుల్లారావు గ్రామానికి చేరుకుని కిందిస్థాయి అధికారుల నుంచి వివరణ కోరారు.

గుండాలను యాదాద్రిలో కలపాలని రాస్తారోకో

గుండాల : గుండాల మండలాన్ని యాదిద్రి జిల్లాలో కలపాలని కోరుతూ సోమవారం మండలంలోని సుద్దాల గ్రామంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు గూడ మధు, ఎగమాటి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన లేకపోవడంతో గుండాల మండలం ఆలేరు నియోజకవర్గంలోనే ఉంటుందని, మండలం జనగామలో ఉండి, నియోజకవర్గం ఆలేరులో ఉండడం వల్ల అభివృద్ధిలో వెనుకబడి పోతుందని అన్నారు. తమ డిమాండ్ నెరవేరేవరకు ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దుల శ్రీనివాస్, బత్తిని మహేశ్, అశోక్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీపీ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్

జనగామ, ఆంధ్రజ్యోతి (దేవరుప్పుల): దేవరుప్పుల చౌరస్తా వద్ద సోమవారం రాత్రి వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్య యాదవ్ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను ఆపి బ్రీత్ ఎనలైజర్ పరికరంతో పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు జరుగుతాయని, వాటి నివారణ కోసం డ్రంకెన్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో దేవరుప్పుల ఎస్సై గడ్డం నరేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది సురేష్, సైదులు, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల నిర్బంధం

జనగామ టౌన్: రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్లకు తరలివెళ్లకుండా సోమవారం జిల్లా వ్యాప్తంగా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌లలో గంటల తరబడి నిర్బంధించారు. చలో నేరేళ్ల పిలుపుభగ్నం కోసం జిల్లాలో జనగామతో పాటు స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి తదితర ప్రాంతాలలో నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జిల్లా కేంద్రంలో 25 మందిని అరెస్ట్ చేసి అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. కాంగ్రెస్ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ ఎండీ.అన్వర్, నాయకులు ఆలేటి సిద్ధిరాములు, వెన్నం సత్యనిరంజన్‌రెడ్డి, వంగాల మల్లారెడ్డి, చెంచారపు బుచ్చిరెడ్డి, కౌన్సిలర్‌లు ధర్మపురి శ్రీను, మేడ శ్రీను, జక్కుల వేణుమాధవ్ తదితరులు ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా స్టేషన్‌లో నినాదాలు చేశారు.



అరెస్ట్ అయిన కాంగ్రెస్ నాయకులు



అంకుశాపూర్ గ్రామ శివారులోని తండాలో బతుకుదెరువుకు వలసబోయిన కుటుంబాల ఇళ్లకు తాళం వేసి ఉన్న దృశ్యం

వలసలతో తండ్లాట



- తరిగొప్పుల మండలంలోని 32 తండాల్లో ప్రజల వలసబాట
- ఉపాధి కరువై.. కుటుంబ పోషణ బరువై..
- కూలిపనులను వెతుక్కుంటూ నగరాలకు పయనం
- అడ్వాన్సులను ఎరగా వేసి, వలసలను ప్రోత్సహిస్తున్న గుంపుమేస్త్రీలు

ఉన్నచోట ఉపాధి కరవైంది... దీంతో కుటుంబ పోషణ బరువైంది. ఎవుసం కలిసి రాక.. ఉపాధిహామీ పనులు దొరకక.. ఒకవేళ దొరికినా సకాలంతో కూలిడబ్బులు చేతికందక కూలీలు నరకయాతన అనుభవిస్తున్నారు. మరోవైపు అప్పులభారం తడిసిమోపెడవుతోంది. ఈక్రమంలో చేసేదిలేక జనగామ జిల్లా పరిధిలోని పలు తండాల నుంచి ప్రజలు నెలకు రూ.10వేలు వచ్చినా చాలనుకొని, కూలి పనులను వెతుక్కుంటూ వివిధ నగరాలకు వలసపోతున్నారు. దీంతో ఆయా ఇళ్లలో పసిపిల్లలు, వృద్ధులు జాడ మాత్రమే కనిపిస్తోంది. కాటికి కాళ్లు చాసిన తమకు చిన్న పిల్లలను అప్పగించి, కొడుకులు, అల్లుళ్లు వలస పోయారంటూ తండాలకు చెందిన వృద్ధులు ఆవేదన వెల్లగక్కుతున్నారు. వారి గుండెఘోషపై ప్రత్యేక కథనమిది.

తరిగొప్పుల (జనగామ జిల్లా)

జనగామ జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల ప్రభావం ప్రజానీకంపై పడుతోంది. ఇందుకు తార్కాణం తరిగొప్పుల మండలంలోని 32 గిరిజన తండాలు. వాటిలో మొత్తం 5000 జనాభా ఉండగా, ఇప్పటిదాకా 2000 మంది వలసెళ్లిపోవడం గమనార్హం. దీంతో ఆయా తండాల్లో చాలా ఇళ్లు తాళాలతో దర్శనమిస్తున్నాయి. కూలిపనుల కోసం రూ.50వేల నుంచి రూ.లక్ష దాకా అడ్వాన్సు పుచ్చుకొని గుంపు మేస్త్రీల వెంట కరీంనగర్, హైదరాబాద్, ముంబై తదితర ప్రాంతాలకు ఎంతోమంది తండావాసులు వెళ్లిపోతున్నారు.

వలసలతో ఎఫెక్ట్ ఈ తండాల్లో..

పంచరాయితండా, మాన్‌సింగ్‌తండా, చింతల్ తండా, పంతులుతండా, గుడిబండతండా, రూప్ల తండా, వెంకట్‌తండా, జాటోతుబోజ్యతండా, కొత్త తండా, దేశ్యతండ, భీల్యతండ, జాలుబాయితండ, వాల్యతండ, ఎన్యానాయక్‌తండ, బొత్తలపర్రె, శివుల తండా.

అప్పులు తీర్చేందుకే..

తండాల్లో సాగు కలిసిరాక, ఉపాధి లేకపోవడంతో అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకే వలస వెళ్తున్నట్లు ఎక్కువ మంది గిరిజనులు చెబుతున్నారు. జిల్లాలో మెట్ట ప్రాంతమైన తరిగొప్పుల మండలానికి ఏ ప్రాజెక్ట్‌ల ద్వారా నీరు అందకపోవడంతో వ్యవసాయం లాభసాటిగా లేదు. వర్షధారంపై ఆధారపడి ఎంతో కొంత సాగు చేస్తే నష్టపోయి అప్పులపాలైన వారు అనేక మంది ఉన్నారు. మరికొందరు ఇళ్ల నిర్మాణం, పెళ్లిలు తదితర కార్యాలకు అప్పులు చేసిన వారున్నారు. తండాల్లో ఉపాధి పనులకు వెళ్లినా గిట్టుబాటుకావడం లేదని, కుటుంబ పోషణకు, అప్పుల తీర్చేందుకు సరిపోవడం లేదని కొందరు తెలిపారు. గుంపు మేస్త్రీల నుంచి ఒకేసారి కొంత పెద్ద మొత్తం అడ్వాన్స్‌గా చేతికి అందుతుండటం కూడా వలసలు వెళ్లేందుకు ఓ కారణంగా తెలుస్తోంది. రూ .50వేల నుంచి రూ.లక్ష వరకు ఒకేసారి చేతికొస్తే కుమార్తెల పెళ్లికో, అప్పులు తీర్చడానికో ఉపయోగపడుతున్నాయని వారు చెబుతున్నారు.

15 తండాలలో 256 కుటుంబాల వలసబాట

తరిగొప్పుల మండలంలోని తండాలవారీగా వలసవెళ్లిన కుటుంబాల వివరాలు ఇలా ఉన్నట్లు ఆంధ్రజ్యోతి పరిశీలనలో తెలిసింది. జాలుబాయితండ - 22, పంచరాయితండ - 08,మాన్‌సింగ్‌తండ - 24, చింతల్‌తండ -18, పంతులుతండ -14, గుడిబండతండ - 17, రూప్లతండ - 15, వెంకట్‌తండ - 20, జాటోతుబోజ్యతండ - 24, కొత్త తండ - 22 ,దేశ్యతండ - 20, భీల్య తండ - 12 , వాల్యతండ - 08, బొత్తలపర్రె - 22, శివులాతండా నుండి 10 కుటుంబాలు వలస వెళ్లాయి.

కొడుకులున్నా అనాథగా మిగిలాను..



నాకు ఇద్దరు కొడుకులున్నారు. వారికి పెళ్లిలు చేశాను. తండాలో ఎవుసం కలిసి రాక అప్పులపాలైన కొడుకులు బతుకు దెరువుకోసం భార్యాపిల్లలతో కలిసి కరీంనగర్‌కు వలస వెళ్లారు. వృద్ధాప్యంలో నాకు ఆసరాగా నిలుస్తారనుకున్న కొడుకులు అనాథగా వదిలివెళ్లారు. ప్రభుత్వం ఏదైనా కాలువల ద్వారా చిన్న చిన్న చెరువు కుంటలను నింపితే ఎవుసం లాభసాటిగా మారుతుంది. అప్పుడే నా కొడుకులు తండాలోనే ఉండే పరిస్థితి ఉంటుంది.

- బానోతు గుగాని, కొత్తతండా

ఆర్థిక ఇబ్బందుల వల్లే వలస వెళ్తున్నాం



మూడు సంవత్సరాలుగా మా తండా నుంచి వలసలు జరుగుతూనే ఉన్నాయి. మాకు రెండెకరాల భూమి ఉన్నా పంటలు పండటం లేదు. అందుకే బతుకుదెరువుకనీ వలస వెళ్తున్నం. అక్కడే పనిచేసుకుంటూ బతుకుతున్నం.

- భూక్య శ్రీరాములు, పంచరాయితండా

గుంపు మేస్త్రీలపై కఠిన చర్యలు



నిబంధనలకు విరుద్ధంగా వ్యక్తులను వలస తీసుకెళ్లడం నేరం. మండలంలో ఎవరైనా గిరిజనులను ఇతర ప్రాంతాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే వలస వెళ్లినవారిని తిరిగి మండలానికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటాం. తండాల్లో ఉపాధి పనులు కల్పించేలా చూస్తాం.

- మహ్మద్ సలీం, తహసీల్దార్, తరిగొప్పుల

పిల్లల చదువు ఆగమైతాంది..



జనగామ జిల్లాలోనే తరిగొప్పుల మండల ప్రాంతంలో అతి తక్కువ వర్షపాతం నమోదుకావడంతో కరువు ఏర్పడింది. దీంతో తండావాసులు వలసకూలీలుగా మారారు. ఇక్కడ నేను రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. తల్లిదండ్రులు వలస వెళ్లడంతో పాటు పిల్లలను కూడా తమ వెంట తీసుకునిపోతున్నారు. అక్కడ పనులు దొరకనప్పుడు మళ్లీ ఇంటికీ వస్తున్నారు. దీంతో పిల్లలు సరిగ్గా పాఠశాలకు హాజరుకాలేకపోతున్నారు.

- దేశబోయిన రామన్న, ప్రభుత్వ ఉపాధ్యాయుడు

వర్షాలు లేక రైతుల అయోమయం

చిన్నగూడూరు (మహబూబాబాద్ జిల్లా)



తెగుళ్లుసోకడంతో దెబ్బతిన్న పెసర చేను

చిన్న గూడూరు మండలంలో ప్రస్తుతం పెసర పూత, పింద దశలో ఉండాల్సిన సమయంలో తెగుళ్ల భారిన పడటంతో రైతులు అయోమయనికి గురవుతున్నారు.ముచ్చటా మూడువాగులు కలిగినప్పటికి చెరువుల్లో నీటిజాడ లేక ఈ ఏడాది కనీసం చెరువు,సాగునీటి బావులపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు సైతం ఇబ్బందులుపడుతున్నారు.చెరువుల్లో నీరు లేక బావురమంటున్నాయి.పలు చెరువుల్లో కనీసం పశువుల దాహర్తీ తీర్చవీలుగాని పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో నారుమళ్ల ముదురిపోతున్నాయి. శ్రీరాం సాగర్ ద్వారా జలాలు వదలాల్సిన అధికారులు కనీసం అటువైపుగా చర్యలు తీసుకోకపోవటం మూలన రైతులు ప్రస్తుత ఖరీఫ్ కన్నీళ్ల పర్యంతంగా మారుతోంది.

కాల్వల్లోకి నీళ్లు వదలకపోవడంతో..

ఖరీఫ్ ప్రారంభంలో ఆశాజనకంగా వర్షాలు కురవటంతో సంతోషపడిన రైతులు పెసర,మినుము ఇతర ఆనాస పంటలు వేసుకున్నారు.ఈ నేపథ్యంలో నీరందక పంటలకు తెగుళ్ల సోకి పంట నష్టాన్ని మిగుల్చుతున్నాయి. అదునులో వర్షాలు ముఖం చాటేయడంతో వేసవిని తలపించేలా ఎండల మూలన పత్తి పంట ఎండిపోతోందని రైతులు వాపోతున్నారు. రిజర్వాయర్లలోకి నీరు సమృద్ధిగా వచ్చి చేరుతున్నప్పటికి కాల్వల్లోకి ఇరిగేషన్ అధికారులు నీళ్ల వదలకపోవటం మూలన చెరువులు,కుంటలు వెలవెల బోతున్నాయి. మరిపెడచిన్నగూడూరు మండలాల్లో గత ఏడాదితో పోలిస్తే సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.4200 హెక్టార్లలో పెసర, హెక్టార్లలో పత్తి, 1400 హెక్టార్లలో వరి సాగు అవుతోంది.



చుక్కనీరు లేని తండా ధర్మారం చెరువు

అప్పులే మిగులుతున్నయ్

ఖరీఫ్,రబీ పంటలు వరుసగా అప్పులు మిగుల్చుతున్నాయి.గత ఏడాది వరి ఆశాజనకంగా పండినప్పటికి గిట్టుబాటు ధరల్లేక అప్పుల ఊబిలో ఉన్నాం.ఈ ఏడాది నీళ్లులేక కన్నీళ్లు వస్తున్నాయి.



- వీరన్న, రైతు

ఎస్ఆర్ఎస్పీ జలాలతో నింపాలి



శ్రీరాం సాగర్ జలాలతో చెరువులు నింపి రైతులను కాపాడాలి. వరుసగా పంటల నష్టాల మూలన సాగు చేయటం ఇబ్బందికరంగా ఉంటోంది.ప్రభుత్వం రైతులకు సాగు నీళ్లందిస్తే ఆత్మస్థైర్యం కలుగుతుంది.

- సంతోష్, రైతు



గుండరాజుపల్లిలో పసుపు పంటకు నీళ్లు పారిస్తున్న రైతు వెంకన్న

కరువు మేఘాలు

వర్షాభావ పరిస్థితులు, తెగుళ్లు కర్షకునికి కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. అదునులోనూ వరుణుడు మోహం చాటు వేయటంతో అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు.అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తాయని ఆశించిన రైతులకు నిరాశే మిగులుతోంది. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు, మరిపెడ, నర్సింహులపేట మండలాల్లోని కొన్ని గ్రామాల్లో మినహా వర్షపు జాడ లేకపోకవటంతో సన్న, చిన్నకారు రైతులతో పాటు వ్యవసాయ కూలీలు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

- అదునులో మొహం చాటేస్తున్న వరుణుడు
- కళ తప్పిన చెరువులు • ఎండుతున్న వరి నారుమడులు

నర్సింహులపేట (మహబూబాబాద్ జిల్లా)

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో కురిసిన వర్షాలకు ఆనందంతో ఖరీఫ్ సాగును ప్రారంభించిన అన్నదాతకు కన్నీరే మిగులుతోంది. రెండు వారాల నుంచి వరుణుడు ముఖం చాటేయడంతో పునాస పంటలు పెసర, మొక్కజొన్న, పసుపు, కంది, పత్తి పంట చేలను కాపాడుకునేందుకు జలాశయాల్లో కొద్దో గొప్పో ఉన్న జలాలతో కర్షకులు భగీరథ యత్నం చేస్తున్నారు. ఎండల తీవ్రతకు ఎండుతున్న పంటలను చూసి రైతులు ఆందోళన చెందుతూ ఆకాశం వైపు దిగులుపడి చూస్తున్నారు.

16 మండలాల్లో..

జిల్లాలోని 16 మండలాల్లో 232 గ్రామాలు, శివారు తండాల పరిధిలో 1,13,991 హెక్టార్లల్లో వివిధ రకాల పంటను సాగు చేశారు. వీటిల్లో పత్తి 37,099 హెక్టార్లు, పెసర 14,666, వరి 31,234, మిర్చి 92,117, పసుపు 4498, మినుములు 61 హెక్టార్లు, కందులు 2367 హెక్టార్లల్లో పంటను సాగు చేశారు. ఎండల తీవ్రత పెరగడంతో పంట చేళు ఎండలకు ఆహుతి అవుతుండడం చూసి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు కురవడంతో కోటి ఆశలతో విత్తనాలు విత్తినప్పటికీ పైరు దశకు వచ్చేసరికి ఎండల తీవ్రత పెరిగిపోవడంతో ఖరీఫ్ పంటలు అర్థాంతరంగా ఎండిపోతున్నాయి.

పంటలు ఎండిపోతున్నాయి..



మాకు ఐదు ఎకరాల సాగు భూమి ఉన్నది. 2 ఎకరాలు పత్తి, ఎకరంలో వరి, 2 ఎకరాలు పెసర పంటలు సాగు చేశాము. భూగర్భ జలాలు తగ్గి పంటలకు సాగునీరు అందడం లేదు. ఎండల తీవ్రతతో పంట చేలు ఎండిపోతున్నాయి. వర్షాకాలంలో కూడా వానాలు పడకపోవడంతో పంటను కాపాడుకోవడానికి చాలా కష్టాలు పడుతున్నాం.

- గుగులోతు జమున, పక్కీరతండ ముంగిమడుగు

ఇలాంటి గడ్డుకాలం ఎప్పుడూ చూడలేదు



ఇలాంటి గడ్డుకాలం నేను ఎప్పుడూ చూడలేదు. ఖరీఫ్ సాగుకు వేలల్లో అప్పులు తెచ్చి సాగును ప్రారంభించాము. పెసర, పసుపు, పత్తి పంట చేలు ఏపుగా పెరగడంతో ఆనందించాము. ఎండల తీవ్రతతో సాగు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయి. దిగుబడి తగ్గి అప్పులే మిగిలేటట్లుగా ఉంది.

- జక్కుల వెంకన్న, గుండంరాజుపల్లి

ముఖం చాటేసిన వరుణుడు..

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో వరుణుడు సకాలంలో కరుణించడంతో కోటి ఆశలతో సాగును ప్రారంభించిన అన్నదాతలు విత్తనాలు విత్తారు. పంట చేలు ఏపుగా పెరిగి చేతికి అందేదశలో రెండు వారాల నుంచి కారుమబ్బులు కమ్మేస్తున్నా వరుణుడు ముఖం చాటేయడంతో వేల హెక్టార్లల్లో పంట చేలు అర్థాంతరంగా ఎండిపోతుండడం చూసి కర్షకులు కన్నీరు పెడుతున్నారు.

ఎండుతున్న పంట చేలు..

పూతదశలో పెసర, మొగ్గ దశలో పత్తి, చేతికి అందవచ్చిన మొక్కజొన్న పంట చేలు ఎండల తీవ్రతకు అర్థాంతరంగా ఎండిపోతున్నాయి. మరో వారం రోజులు ఎండల తీవ్రత ఇలాగే ఉంటే వేల హెక్టార్లల్లో పంట చేలు ఎండిపోయి రైతులకు తీవ్రత నష్టం వాటిల్లడం తప్పదని రైతులు ఆవేధన చెందుతున్నారు. గడిచిన సంవత్సరం మద్దతు ధర లేకపోవడం, ఈ యాడాది వర్షాభావ పరిస్థితులతో రైతులు పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోనున్నారు. సాగుకు తెచ్చిన అప్పులు రెట్టింపు కావడం, పిల్లల చదువులు ముందుకు సాగకపోవడం కుటుంబాన్ని సాకడం రైతులకు కష్టతరంగా మారనున్నది.

అడుగంటిన భూగర్భ జలాలు..

ఎండల తీవ్రత పెరిగి పోవడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోయాయి. వ్యవసాయ బావులు, బోరు బావుల్లో నీరు క్రమేపి తగ్గుతుంది. పగలు మొత్తం మోటారుకు అందాల్సిన సాగు నీరు అంచలంచలుగా తగ్గుతుండడంతో సాగు కష్ట తరంగా మారిందని ఆందోళన చెందుతున్నారు.



బొజ్జన్నపేటలో ఎండిపోతున్న మొక్కజొన్న చేను

బీమా కల్పించని ధీమా..

ప్రతి యేటా పత్తి, మిర్చి, మొక్కజొన్న, పసుపు రైతులు పంటల బీమా చేస్తున్నప్పటికీ వాతావరణ సమతూల్యత ప్రభావంతో అతివృష్టి, అనావృష్టి సమస్యతో నిత్యం రైతులు నష్టపోతునే ఉన్నారు. గత మూడుళ్ళ నుంచి మండలంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు పంటను నష్టపోతున్నప్పటికీ అటు ప్రభుత్వం.. ఇటు భీమా కంపెనీల నుంచి ఎలంటి పరిహారం అందడంలేదు.

మత్స్యకారులకూ తప్పని తిప్పలు

కాకతీయ కాలనీ (హన్మకొండ)

మత్స్యకారులపై ప్రకృతి కన్నెర్ర చేస్తోంది. వర్షాధారంగా చేపల పెంపకంతో ఉపాధి పొందుతున్న మత్స్యకారులకు ఈ సంవత్సరం నిరాశే మిగులుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో 654 మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘాలలో 86 మహిళా సహకార సంఘాలున్నాయి. దాదాపు 60 వేల మంది మత్స్యకారులు చేపల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నారు. రెండేళ్లుగా ప్రభుత్వమే ఉచితంగా మత్స్యకారులకు చేపపిల్లలను పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. 16 రిజర్వాయర్‌లు, 716 సాగునీటి ట్యాంకులు, గ్రామ పంచాయతీల పరిధిలో 3600 చిన్నకుంటలు, చెరువులలో చేపల పెంపకం చేపడుతున్నారు. వర్షాలు కురిసే జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో చెరువులు, కుంటలు, ఇతర జలవనరులలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో చేపపిల్లల్ని వదిలి పెంపకం ప్రారంభిస్తుంటారు. దాదాపు 8 నెలల పాటు జాగ్రత్తగా పెంపకం చేస్తే చేపలు అనుకున్న స్థాయిలో లాభాలను తెచ్చిపెడతాయి. ప్రతీ ఏటా 13 నుంచి 20 వేల టన్నుల చేపల దిగుబడి సాధిస్తున్నారు. ఈ సంవత్సరం సమయం దాటిన తరువాత చేపపిల్లలను వేసినా ఎదుగుదల లేక వాటిని పెంపకంలో ఆర్థిక నష్టాలు భరించాల్సి వస్తుందని గంగపుత్రులు వాపోతున్నారు.

మత్స్యకారులను ప్రభుత్వమే ఆదుకోవాలి



- బుస్స మల్లేశం, జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘం అధ్యక్షుడు

ఈ సంవత్సరం ఉమ్మడి జిల్లా మత్స్యకారులకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఎనిమిది కోట్ల చేపపిల్లలు సిద్ధం చేసింది. వర్షాభావం కారణంతో చేపపిల్లల్ని ఇంకా మత్స్యకారులకు పంపిణీ చేయలేదు. చెరువులో నీరు కూడ చేపలు పెంచేంత లేకపోవడంతో చేప పిల్లలను తీసుకోవడం లేదు. ఈ పరిస్థితుల్లో చేప పిల్లల్ని చెరువుల్లో వేసినా అవి బతికే అవకాశాలు తక్కువ. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులను ఆదుకోవాలి.

మన విత్తనం.. మనదే పెత్తనం..

రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి గోవిందరావుపేటలోని విత్తన శుద్ధికేంద్రం బాసటగా నిలుస్తోంది. మన విత్తనం.. మనదే పెత్తనం.. నినాదంతో మెరుగైన ఫలితాలు సాధిస్తోంది. ప్రారంభమైన మొదటి సీజన్‌లో రికార్డుస్థాయిలో విత్తనాలను ఉత్పత్తిచేసి భరోసానిస్తోంది. కాకతీయుల వరప్రదాయిని లక్నవరం సరస్సు జలాలతో పుట్లకొద్ది ధాన్యాన్ని పండిస్తున్న ఇక్కడి అన్నదాతలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఓవైపు కొత్త వంగడాలను సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూనే.. మరోవైపు మిగతా రైతులకు కావాల్సిన సీడ్ విత్తనాలను సైతం ఉత్పత్తి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.



గోవిందరావుపేటలోని ప్రభుత్వ విత్తనశుద్ధి కేంద్రంలోని యంత్ర సామగ్రి

- తెలంగాణకు తలమానికంగా వరిధాన్యం విత్తనోత్పత్తి కేంద్రం
- ప్రారంభమైన తొలి సీజన్‌లోనే సక్సెస్

గోవిందరావుపేట (జయశంకర్ జిల్లా)

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీడ్‌బ్యాంకు నిధుల నుంచి రూ.3.89 లక్షలతో గోవిందరావుపేటలో విత్తనశుద్ధి కేంద్రం, 15వేల క్వింటాళ్ల సామర్థ్యం కలిగిన గోదాము నిర్మించారు. ఈఏడాది మే 4న వ్యవసాయ శాఖామంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా దీన్ని ప్రారంభించారు.

సన్నాల సాగులో ఖ్యాతిగడిస్తూ..

నీటి లభ్యతను బట్టి రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్, రబీలో వరి సాగవుతోంది. ఖరీఫ్‌తో పోల్చుకుంటే రబీలో సాగు తగ్గుతుంది. అయితే రెండు కాలాలకు కలిపి 25వేల క్వింటాళ్ల విత్తనాలను ఇక్కడ ఉత్పత్తి చేస్తున్నారు. గత 30ఏళ్లుగా నాణ్యమైన విత్తనధాన్యం సాగుచేస్తూ తెలుగురాష్ట్రాల్లో పేరుగాంచిన స్థానిక రైతులు గడిచిన కొన్నేళ్లుగా కొత్త రకం వంగడాలను కూడా ఉత్పత్తి చేస్తున్నారు. వ్యవసాయ శాఖ ప్రయోగాత్మకంగా సృష్టించిన రకాలను లక్నవరం సరస్సు ఆయకట్టులో సాగుచేసి మెరుగైన దిగుబడి సాధిస్తున్నారు. ఆర్ఎన్ఆర్-15048తోపాటు బీపీటీ, 1010, 1001, బతుకమ్మ, పూనారం సన్నాలను విరివిగా సాగుచేస్తున్నారు. మంచి నాణ్యత ఉండటంతో ప్రభుత్వ, ప్రైవేటు విత్తనకంపెనీలు క్యూ కడుతున్నాయి. ప్రభుత్వం 25వేల క్వింటాళ్ల సీడ్ విత్తనాలను సేకరిస్తుండగా, ప్రైవేటు సంస్థలు సుమారు 40వేల క్వింటాళ్ల దాకా ఇక్కడి నుంచి సేకరిస్తున్నాయి.

ఉత్పత్తి పెంచాలనే డిమాండ్

లక్నవరం సరస్సు ఆయకట్టులో అధికారికంగా 8500ఎకరాలు, అనధికారికంగా 12వేల ఎకరాలు సాగవుతుండగా ఎక్కువ మంది రైతులు సీడ్ ధాన్యాన్నే సాగుచేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఏర్పాటుచేసిన విత్తనశుద్ధికేంద్రం సామర్థ్యం 25వేల క్వింటాళ్లే కాగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలనుంచి వస్తున్న డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తిని పెంచాల్సి ఉంది. గత రబీ సీజన్‌లో సన్న ధాన్యం క్వింటాకు ప్రభుత్వం రూ.2250, ప్రైవేటు సంస్థలు రూ.1700 చెల్లించాయి. ప్రైవేటు సంస్థలతో పోల్చుకుంటే ప్రభుత్వం సేకరించే ధాన్యానికి మంచి రేటు వస్తుండటంతో మిగతా రైతులు కూడా తమ ధాన్యాన్ని ప్రభుత్వమే సేకరించాలని కోరుతున్నారు.

గోదాములు సరిపడా లేక..

తెలంగాణ సీడ్ కార్పొరేషన్ నిర్మించిన గోదాములు సరిపోవడంలేదు. 15వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యంతో ఒకే గిడ్డంగి నిర్మించగా ఉత్పత్తి మాత్రం 25వేల క్వింటాళ్లు కావడంతో బస్తాలను నిల్వచేయడం కష్టంగా మారింది. అదనంగా మరో 15వేల క్వింటాళ్ల నిల్వ సామర్థ్యం కలిగిన గోదామును నిర్మించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. ICC Women's Cricket World Cup 2017 won by…
1) England 2) India
3) South Africa 4) Australia

2. 105th Indian Science Congress 2018 to be held in
1) Osmania University, Hyderabad
2) S.V.University, Tirupati
3) University of Mysore, Mysore
4) University of Mumbai, Mumbai

3. Find the wrong pair?
1) National Voters Day : January 25
2) National Science Day : February 28
3) National Mathematics Day : March 22
4) National Civil Services Day : April 21

4. Name the largest economy in the European Union (EU)?
1) United Kingdom 2) France
3) Germany 4) None of these

5. Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?
1) Ministry of Home Affairs
2) Ministry of Law and Justice
3) Ministry of Women and Child Development
4) Ministry of Human Resource Development

6. The United Nations declared 2017 as…..
1) International Year of Family Farming
2) International Year of Soils
3) International Year of Pulses
4) International Year of Sustainable Tourism for Development

7. Nobel Prizes are awarded every year in …..
1) 5 categories 2) 6 categories
3) 7 categories 4) 8 categories

8. Find the Indirect Tax?
1) Income Tax 2) Corporate Tax
3) Gift Tax 4) Goods and Service Tax

9. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000 4) None of these

10. At present member nations of NATO?
1) 27 2) 28 3) 29 4) None of these

11. Who is associated with Bachpan Bachao Andolan?
1) Medha Patkar 2) Anna Hazare
3) Baba Amte 4) Kailash Satyarthi

12. Income Tax Day observed every year in India on…..
1) June 29 2) July 24
3) August 29 4) September 15

13. Which country has recently declared total independence from IMF and World Bank (WB)?
1) North Korea 2) South Korea
3) Bolivia 4) Myanmar

14. Who is Takehiko Nakao?
1) The President of New Development Bank
2) The President of Asian Development Bank
3) The President of World Bank
4) The President of Asian Infrastructure Investment Bank

15. Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?
1) Harmanpreet Kaur 2) Poonam Raut
3) Rajeshwari Gayakwad
4) Mithali Raj

16. Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to
1) Mauritius 2) Trinidad and Tobago
3) Jamaica 4) Panama

17. Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..
1) 24 July 2017 2) 25 July 2017
3) 26 July 2017 4) 27 July 2017

